విశాలాంధ్ర కృష్ణా జిల్లా

సమస్యలపై కలెక్టర్‌కు వినతి

విశాలాంధ్ర- మచిలీపట్నం : ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులకు జీతాలు అందని విషయమై సోమవారం జిల్లా కలెక్టర్ బాలాజీకి మున్సిపల్ కార్మికులు వినతి పత్రం అందజేశారు. వినతి పత్రాన్ని అందుకున్న కలెక్టర్ సంబంధిత మున్సిపల్ అధికారికి ఆయన చరవాణి ద్వారా మాట్లాడి, మున్సిపల్ కార్మికులకు వెంటనే జీతాలు పడేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ మచిలీపట్నం ప్రధాన కార్యదర్శి యర్రం శెట్టి ఈశ్వర రావు, అధ్యక్షులు తాటిపర్తి రామకృష్ణ సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఓడుగు చైతన్య కుమార్, సీపీఐ నాయకులు మోదుమూడి రామారావు, మున్సిపల్ కార్మికులు కర్నాటి అర్జున్‌రావు, యర్రంశెట్టి శ్రీమన్నారాయణ, నజీర్‌హుస్సేన్, ఖగ్గ శివరామస్వామి, తాడిశెట్టి వీర వెంకటేశ్వరరావు, గుర్రం దుర్గారావు, సీరం శెట్టి విజయ, శివరాత్రి సాయమ్మ, సీరంశెట్టి వెంకటేశ్వరరావులు తదితరులు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

విశాలాంధ్ర- కూచిపూడి : మొవ్వ మండలం కొండవరం గ్రామంలో కాకుళ్ళ శ్రీకాంత్‌కు సీఎం సహాయనిధి ద్వారా విడుదలైన రూ.40వేలు చెక్కును ఆంధ్రప్రదేశ్ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్, మొవ్వ మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు లింగమనేని రామలింగేశ్వరరావు అందజేశారు. పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ఆదేశాలతో చెక్కు పంపిణీ చేశారు.

నిరసన చేపట్టిన సహకార శాఖ ఉద్యోగులు

విశాలాంధ్ర-మోపిదేవి: మోపిదేవి లో కేంద్ర సహకార బ్యాంక్ నందు సోమవారం రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘం ఉద్యోగుల యూనియన్ల ఐక్యవేదిక జేఏసీ ఆధ్వర్యంలో ప్లే కార్డులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార సంఘం ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోరుతూ మోపిదేవి మండలం పరిధిలోని సహకార సొసైటీ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లు వారి డిమాండ్లు పరిష్కరించాలని నినాదాలు చేశారు. జీవో నెంబర్ 36 వెంటనే అమలు చేసి 2019&2024 పెండింగ్‌లో న్న వేతన సవరణలు చేయాలి. అప్పటివరకు మధ్యంతర భృతి ఇవ్వాలని, సహకార సంఘ లలో పనిచేసే ఉద్యోగులను కూడా ప్రభుత్వ ఉద్యోగులకు అమలుచేసే విధంగా రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలకు పెంచాలని 2019 తర్వాత సహకార సంఘాల్లో చేరిన ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని కోరారు. ఖాళీగా ఉన్న సీఈవో పోస్టులను భర్తీ చేయాలని తెలిపారు. యూనియన్ నాయకులు మునీంద్ర మాట్లాడుతూ సోమవారం ప్రతి డీసీసీబీ కార్యాలయ వద్ద ధర్నా నిర్వహిస్తున్నామని 16న అన్ని జిల్లా సహకార కార్యాల యం వద్ద ధర్నా, వినతిపత్రం అందిజేస్తారన్నారు. 29న సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా సహకార సంఘాల ఉద్యోగులతో విజయవాడలో ధర్నా చౌక్ వద్ద మహాధర్నా, ఉన్నత అధికారులకు వినతి పత్రం అందించడం జరుగుతుందని ఐదవ తారీకు సోమ వారం నుండి 26 జిల్లాలు పూర్తి అయ్యేవరకు విజయవాడ ధర్నా చౌక్ వద్ద రిలే నిరాహార దీక్షలు జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మోపిదేవి మండలంలోని సొసైటీ కార్యదర్శులు మునిపల్లి నాగ మునీంద్ర, అల్లం శెట్టి యేసయ్య, రామ్మోహన్‌రావు, మోపిదేవి వెంకటేశ్వర రావు, శ్రీనివాసరావు, అఖిల్, తుటారం నాగమ ల్లేశ్వరరావు, కంప్యూటర్ ఆపరేటర్లు సిబ్బంది పాల్గొన్నారు.

ప్లే కార్డ్సుతో సొసైటీ ఉద్యోగులు ధర్నా

విశాలాంధ్ర-కూచిపూడి : తమ సమస్యల పరిష్కారం కోసం మొవ్వ మండలంలోని కూచిపూడి,మొవ్వ, మొవ్వపాలెం, కోసూరు, కాజ, అయ్యంకి, చినముత్తేవి లలోని కోఆపరేటివ్ సొసైటీలసిబ్బంది మొవ్వకోఆపరేటివ్ బ్యాంకు వద్ద, అవురుపూడి, మంత్రి పాలెం సొసైటీల సిబ్బంది సోమవారం గూడూరు కో-ఆపరేటివ్ బ్యాంకు వద్ద ధర్నా నిర్వహించి తమ డిమాండ్స్ ఆయా బ్యాంకు అధికారులకు అందజేశారు. దీనిలో భాగంగానే మొవ్వ బ్రాంచ్ పరిధిలోని యూనియన్ నాయకులు పింగళి వెంకట రమణారావు, జొన్నలగడ్డ సత్యనారా యణ నాయకత్వంలో 30 మందికి పైగా సిబ్బంది ప్లే కార్డ్స్ చేత పట్టుకొని నినాదాలతో ధర్నా నిర్వహించారు. వీరికి సీఐటీయూ నేతలు సంఘీభావం తెలిపారు.

టీడీపీ నేతకు మాతృవియోగం

విశాలాంధ్ర-మోపిదేవి : మోపిదేవి మండలం బొబ్బర్లంక గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దొప్పలపూడి జగదీష్ మాతృమూర్తి, సర్పంచ్ దొప్పలపూడి గంగాభవాని అత్త దొప్పలపూడి సరోజిని (79) గుండెపోటుతో సోమవారం తెల్లవారుజామున మృతి చెందారు. ఆమె భౌతిక కాయాన్ని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సందర్శించి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. సరోజిని మృతిపై తన ప్రగాఢ సంతాపం, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. టీడీపీ మండల అధ్యక్షులు నడకుదుటి జనార్దనరావు, మాజీ సీడీసీ చైర్మన్ రావి నాగేశ్వరరావు, బుల్లిబాబు, మౌళి పాల్గొన్నారు.

మత్స్యకారులకు అవగాహన సదస్సు

విశాలాంధ్ర-మచిలీపట్నం: మండల పరిధిలోని పెద కానూరులో సార్డ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మత్స్య కార కుటుంబాలకు అవగాహన సదస్సు సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపు సత్యనారాయణ పాల్గొని, మాట్లాడుతూ రొయ్యల పరిశ్రమ మత్యకార కుటుంబాలకు పని ప్రదేశంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఆయన వివరించారు. అలాగే రాష్ట్ర, కేంద్రప్రభుత్వాల పథకాలు గురించి ఆయన చక్కగా వివరించారు. డ్వాక్రా గ్రూపుల మహిళలు ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామిక వేత్త తయారవ్వాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రూప్ సభ్యులు లోను ద్వారా వచ్చిన అమౌంట్‌ని చిన్నచిన్న కుటీర పరిశ్రమలు ఎలా పెట్టుకోవాలో ఆయన వివరించారు. అదే విధంగా హార్ట్ ఎటాక్ గురించి సీపీఆర్ ఎలా చేయాలో గ్రామ ప్రజలకు మాలిక్యూర్ ద్వారా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం సార్డ్స్ స్వచ్ఛంధ సంస్థ ప్రతినిధులు చంద్రశేఖర్, హరికృష్ణ జీఎస్ రాజు, ఎం, ఆశ వర్కర్స్ , బండి వీరస్వామి అంగన్వాడీ కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అయోమయంలో ఉయ్యూరు మున్సిపాలిటీ...

విశాలాంధ్ర- ఉయ్యూరు : చైర్మన్ టిడిపి వైస్ చైర్మన్ వైసిపి అర్థం కాని అయోమయ పరిస్థితి ఉయ్యూరు మున్సిపల్ కౌన్సిల్లో గత రెండేళ్లుగా కొనసాగుతోంది. నేడు నాయకత్వ లేమితో కొట్టుమిట్టాడుతున్న వైసీపీకి వలస వచ్చి పోటీ చేసి ఉయ్యూరు నగర పంచాయతీని వైసీపీ తరఫున చైర్మన్ కైవసం చేసుకుని పాలకవర్గాన్ని ఏర్పాటు చేశారు. నాటినుండి 2024 వరకు వైసిపి తరఫున విధులు నిర్వహించి న ఉయ్యూరు నగర పంచాయతీ కాస్త కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరుణంలో ఉయ్యూరు మున్సిపాలిటీగా రూపాంతరం చెందింది. దీంతో నిధులు కూడా మెండుగా పచ్చాయి. పాలక వర్గంలో ఉన్న పలువురు సభ్యులు వైసీపీలో ఉంటూనే టిడిపికి చైర్మన్‌కు అందు బాటులో ఉంటూ ప్రతి నిధ్యాన్ని చక్క బెడుతు న్నారు. ఈ క్రమంలో చైర్మన్ చేసిందే చట్టం చెప్పింది వేదం అనేలా ఉయ్యూరు మున్సిపల్ పాలన కొనసాగుతుందని నానడి లేకపోలేదు. ఈ క్రమ ంలో అటు వైసీపీ శ్రేణితోది ఇటు టిడిపి శ్రేణులతో కలిసి మెలిసి విధులు నిర్వహిస్తూ తమదైన శైలిలో చైర్మన్ ప్రత్యేక పాలన నిర్వహిస్తు న్నారు. మున్సిపాలిటీలో గత రెండు సంవత్సరాల క్రితం ప్రతిపక్షంగా ఉన్న టిడిపి నేడు అధికార పక్షంగా వ్యవహరి స్తుండగా అధికార పక్షంలో ఉన్న వైస్ చైర్మన్ లు ఇతర కౌన్సిలర్లు ప్రతిపక్ష హోదాలో విధులు నిర్వహించక పోవడం పట్టణవాసులను కలవరపెడుతుంది. ఏ సమస్యల పరిష్కారం లోనూ ఏ పార్టీ అధికార పార్టీలో తెలియని దుస్థితిలో పట్టణవాసులు జీవనం కొనసాగిస్తున్న పరిస్థితి నెలకొంది. దీంతో పట్టణంలో సమస్యలు కొకోల్లలుగా దర్శన మిస్తు న్నాయనటం లో సందేహం లేదు. ఒక పక్క పాలకవర్గం మొత్తాన్ని చేతబట్టి చైర్మన్ విధులు నిర్వహిం చడం వెనక అంతర్యం ఏమిటని ప్రశ్నలు తలెత్తుతున్నాయి. దీనికి తోడు ఉయ్యూరు మున్సిపాలిటీకి చెందిన ప్రజా ధనాన్ని దుర్విని యోగం చేయ దంలోను పాలక వర్గం అధికార యంత్రాంగం ముందడుగు వేస్తుందనడంలో సందేహం లేదు. ప్రజా సమస్యల పరిష్కారంలో పట్టణ పాలక వర్గంతో పాటు అధికార యంత్రాంగం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

సమస్యలు పరిష్కరించాలని పీఏసీఎస్ ఉద్యుగుల నిరసన

విశాలాంధ్ర- చల్లపల్లి : సహకార సంఘ ఉద్యుగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్థానిక జిల్లా సహకార బ్యాంకు ఎదుట మండల పరిధిలోని అన్ని సహకార సంఘాల ఉద్యుగులు సోమవారం ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఓ నెం. 36 వెంటనే అమలుపరిచి డీఎల్ఎస్ఎఫ్ ఏర్పాటుతో జీతభత్యాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు ప్రతి 5 సంవత్సరాలకు వేతన సవరణ చేయవలసి ఉండగా ఇప్పటి వరకు జరగలేదని 2019, 2024 తాలుకు పెండింగ్‌లో వున్న వేతన సవరణలు చేయాలని, అప్పటివరకు మధ్యంతర భృతి ఇవ్వాలన్నారు. గ్రాట్యుటీ చట్టాన్ని అమలు పరిచి చట్ట ప్రకారం గ్రాట్యుటీ చెల్లింపులు చేయాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగులకు అమలగు చున్న 62 సంవత్సరాల రిటైర్మెంట్ వయస్సు అమలుపరచాలని డిమాండ్ చేయారు. ఉద్యోగి సర్వీస్‌లో మరణిస్తే ఆ కుటుంబం ఆధారం లేకుండా పోతున్నందున ప్రతి ఉద్యోగికి రూ.20 లక్షలు టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీ చేయించి కుటుంబాలకు భరోసా కల్పించాలన్నారు.తమ డిమాం డ్లను వెంటనే అమలు చేయాలను నినాదాలు చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్‌లసీఈవోలు తోట కృష్ణారావు, చంద్ర రవికుమార్, కోరుకొండ శ్రీనివాసరావు, ఎస్.ఎస్.చక్రపాణి, ఎల్. రమేష్, సోమేశ్వరరావు, నాగేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

డిపోలో బియ్యం సక్రమంగా అందించాలి

విశాలాంధ్ర- మచిలీపట్నం : మచిలీపట్నం చౌక ధర డిపోలు ప్రతిరోజూ ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం 12 వరకు సాయంత్రం నాలుగు గంటల నుండి 8 గంటల వరకు తెరిచి ఉంటాయని ప్రభుత్వాలు ప్రకటనలు చేసినప్పటికీ డిపోలు సక్రమంగా తెరవడంలేదని రేషన్ కార్డుదారులకు బియ్యం సక్రమంగా అందట్లేదని సీపీఐ నియోజవర్గ కార్యదర్శి ఒడుగు చైతన్యకుమార్, సహాయ కార్యదర్శి యర్రం శెట్టి ఈశ్వరరావులు సోమవారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. డిపో డీలర్లు వారి ఇష్టం వచ్చినట్టుగా సమయపాలన లేకుండా తెరుస్తున్నారని ప్రతి డిపోలోను ఐదో తేదీ కల్లా బియ్యం అయిపోయాయని అని చెప్పడం సోచనీయంగా ఉందని, డిపోకి 200 కార్డులకే బియ్యం సరఫరా చేస్తున్నారని సరుకు అయిపోయిందని డీలర్లు చెబుతున్నారని, బియ్యం అందకపోగా డిపోల చుట్టూ తిరగలేక కార్డుదారులు అగచాట్లు పడుతున్నారని ఇకనైనా సివిల్ సప్లై అధికారులు ప్రతి కార్డుకి రేషన్ బియ్యం అందేల చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

సహకార సంఘాల ఉద్యోగులు సమ్మె

విశాలాంధ్ర -పమిడిముక్కల : సహకార సంఘాలలో పనిచేసి ఉద్యోగులు ప్రభుత్వ ఉద్యోగులతో పాటు తమకు కూడా అన్ని సదుపాయాలు ఏర్పాటు చేయాలని పలు సంఘాలు సమ్మె నిర్వహించాయి. వీరంకు లాకులోని సహకార బ్యాంకు వద్ద పలు సంఘ నాయకులు వారి 12 డిమాండ్లు అమలు చేయాలని సమ్మె చేశారు. అమీనాపురం వీరంకిలాకు పమిడి ముక్కల కృష్ణాపురం అగినపర్రు హనుమంతపురం కపిలేశ్వరపురం బ్యాంకు ఉద్యోగులు ఈ సమ్మెలో పాల్గొన్నారు.

అవినీతిపై విజిలెన్స్ విచారణ జరపాలి

మంత్రి నారాయణకు వినతి

విశాలాంధ్ర-ఉయ్యూరు: ఉయ్యూరు మున్సిపాలిటీలో చైర్మన్, కమిషనర్ అవినీతిపై విజిలెన్స్ విచారణ జరిపించాలని కోరుతూ రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణకు వినతిపత్రం సమర్పించినట్లు సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాసగౌడ్ తెలిపారు. యుఎఫ్ ఆర్టీఐ సభ్యుల బృందం సోమవారం మంత్రిని సచివాలయంలో కలసి మున్సిపల్ చెర్మన్, కమిషనర్ అవినీతిపై ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. మున్సిపాలిటీలో మోటార్లు వైండింగ్ నిమిత్తం మరమ్మతులు చేయకుండానే లక్షల రూపాయలు ఖర్చుచేసినట్టు, వాటర్ ట్యాంకులు శుభ్రం చేయదానికి, బ్లీచింగ్ నిమిత్తం లక్షల రూపాయలు, త్రాగునీరు శుభ్రపరిచేందుకు అవసరమైన లిక్విడ్ క్లోరినేషన్ చేయకుండా బిల్లులు పెట్టి అవి నీతికి పాల్పడడమే కాక, మొంథా తుపాను సందర్భంగా వాటర్ ట్యాంకుల వద్ద 9 జనరేటర్లకు రోజువారీ అద్దె రూ.3.30 లక్షలు, పారిశుధ్య కార్మికుల రెయిన్కోట్ల నిమిత్తం రూ. 90వేలు, మొంథా తుపాను సందర్భంగా విరిగిన చెట్లు తొలగించేందుకు రూ.4 లక్షలు, రెల్లికాలనీ వాటర్ ట్యాంకు వద్ద మోటార్ స్విచ్ రూము మరమ్మతుల నిమిత్తం రూ.3.75 లక్షలు ఖర్చుచేసినట్టు చూపిస్తూ పెద్దయెత్తున అవినీతికి పాల్పడి ప్రజాధనం దిగమింగారని పేర్కొన్నారు. గత ఐదు సంవత్సరాలుగా ఎగినపాడు చెరువువద్ద చెత్త పోయించి సర్దడానికి లక్ష రూపాయలు ఖర్చుచేశారని ఆరోపిస్తూ చైర్మన్, కమిష నర్ అవినీతిపై విజిలెన్స్ విచారణ జరిపించాలని మంత్రికి సమర్పించిన వినతిపత్రంలో పేర్కొన్నట్లు శ్రీనివాసగౌడ్ తెలిపారు. ఆరోపణలపై సత్వరమే విచారణ జరిపిస్తామని మంత్రి హామీ ఇచ్చినట్లు ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రజారోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ

విశాలాంధ్ర-పెనమలూరు : ప్రజారోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ అధికారుల బాధ్యతే అని, పరిస్థితులను అంచనా వేసి వెంటనే చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బోడేప్రసాద్ అన్నారు. పెనమలూరు ప్రధాన ఆరోగ్యకేంద్రాన్ని సోమవారం ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా రోగులకు వైద్యులు అందిస్తున్న సేవలను, ఆరోగ్య కేంద్రంలో అధికంగా నమోదవుతున్న అనారోగ్య వివరాలను అడిగి తెలుసుకుంటున్నారు. కలుషిత నీటి సరఫరాతో ప్రజలు అనారోగ్యం పాలవుతారని, అశ్రద్ద వహిస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయని తెలిపారు. స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ఎస్టీయూ జిల్లా కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవం

విశాలాంధ్ర- మచిలీపట్నం : కృష్ణాజిల్లా శాఖ 79వ వార్షిక కౌన్సిల్ సమావేశంలో నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా పి.ఇమ్మానియేల్, యు.వి.కృష్ణమూర్తిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా డైట్ సీనియర్ లెక్చరర్ డాక్టర్ పి వినయ్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత విద్యారంగం పరిస్థితి ఉపాధ్యాయుల కర్తవ్యం అనే అంశంపై కీలక ఉపన్యాసం చేశారు. విద్యార్థులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు మధ్య చక్కని సంబంధాలు ఏర్పడినప్పుడు విద్యావ్యవస్థలో గణనీయమైన మార్పులు వస్తాయని ఆ విధంగా కృషి చేయాలని ఉపాధ్యాయులను ఆయన కోరారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీపీఐ జిల్లా కార్యదర్శి నార్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినా, ఉద్యోగులు ఉపాధ్యాయులపై ప్రభుత్వ వైఖరి మాత్రం మారడం లేదన్నారు. ఈ సమావేశంలో ఎస్టీయూ జిల్లా శాఖ పూర్వ అధ్యక్షులు ఓజేయం వి హనుమంతరావు, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి.ఇమ్మానియేల్, డి చంద్రశేఖర్, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ఎం వి ఎస్ ఎన్ ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు. 2025-27 కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవం నూతన అధ్యక్షులుగా పీకా ఇమ్మానుయేల్, (తోట్లవల్లూరు మం.), ప్రధాన కార్యదర్శిగా ఉప్పలపు వెంకట కృష్ణమూర్తి, (మచిలీపట్నం అర్బన్), ఆర్థిక కార్యదర్శిగా కొణతం మాధవ రావు ఎన్నికయ్యారు. అలాగే పదిమంది రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

కలెక్టర్‌తో వాగ్వాదం

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మీకోసం కార్యక్రమంలో సోమవారం బంటుమిల్లి మండలం జయపురం గ్రామానికి చెందిన సబ్బిశెట్టి పద్మావతి, సబ్బిశెట్టి వెంకట మదన్ కుమార్‌లు జిల్లా కలెక్టర్‌కు తమ సమస్యపై ఫిర్యాదు చేయడానికి వచ్చారు. బాదితుల చెరువు సమస్యను పరిష్కరి స్తామని కలెక్టర్ హామీ ఇచ్చినా మదన్ కుమార్ తన దుడుకు తనంతో కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులతో వాగ్వాదానికి దిగారు. తన పొలం సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆవేశంతో అరుస్తున్న మదన్ కుమార్‌ను అధికారులు వాగ్వాదా నికి దిగడం మంచిది కాదని చెప్పినా వినకుండా ఆవేశంతో వాగ్వాదానికి దిగడం అధికారులను ఆశ్చర్యానికి గురి చేసింది. మీకోసం కార్యక్రమంలో కలెక్టర్‌తో వాగ్వాదం చేస్తూ విధులకు ఆటంకం కలిగించాడు. నిమిషాలలో తన సమస్యను పరిష్కరించాలని బాధితుడు చెప్పడం తీవ్ర విమర్శలకు గురి చేసింది. కలెక్టర్ విధు లకు ఆటంకం కలిగించినా పోలీసులు అతనిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని తెలుస్తుంది. మీకోసం కార్యక్రమంకు వచ్చే మరికొంత మంది అధికారులతో ఈ విధంగా ఘర్షణకు దిగే అవకాశాలు కూడా లేకపోలేదు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

విశాలాంధ్ర - గుడివాడ : రాష్ట్రంలో పేదల కష్టం తెలిసిన గొప్ప నాయకుడు సిఎం చంద్రబాబు అని, బాధల్లో ఉన్న ప్రజలకు సహాయం అందించడంలో ఆయన ఎప్పుడూ ముందే ఉంటారని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. సోమవారం స్థానిక ఏలూరురోడ్డులోని టిడిపి కార్యాలయంలోని ప్రజావేదికలో గుడివాడ నియోజకవర్గ పరిధిలోని 20 మంది బాధితులకు మంజూరైన రూ.10.05 లక్షల చెక్కులను ఎమ్మెల్యే రాము బాధిత కుటుంబ సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గోకవరపు సునీల్, టిడిపి పట్టణాధ్యక్షుడు దింట్యాల రాంబాబు, జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్, నాయకులు పంద్రాజు సాంబయ్య, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అనాథ పిల్లలకు ఆరోగ్య కార్డులు

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : నగరంలోని కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలు నందు సోమవారం జిల్లా కలెక్టర్ డీకె. బాలాజీ ఎన్టీఆర్ వైద్య సేవల అమృత ఆరోగ్య పథకం కింద 17 అనాథాశ్రమాలకు చెందిన 82 మంది అనాథ పిల్లలకు ఆరోగ్య కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం మంజూరు చేసిన ఈ ఆరోగ్య కార్డుల ద్వారా ఆరోగ్యశ్రీ కార్డుల మాదిరిగానే అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఉచితంగా వైద్య చికిత్సలు పొందవచ్చని తెలిపారు. ఈకార్డులను అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అనాథ పిల్లలకు ఆరోగ్య పథకం ఎంత గానో ఉపయోగపడు తుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ఓ డా. యుగంధర్, ఎన్టీఆర్ వైద్య సేవల జిల్లా సమన్వయకర్త డా. సతీష్, ఐసిడిఎస్ పిడి ఎంఎన్. రాణి, పలువురు అనాథ పిల్లలు పాల్గొన్నారు.

యువకులకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-ఉయ్యూరు: ఉయ్యూరు శివాలయం రోడ్డులో ఇటీవల విద్యుదాఘాతానికి గురై తీవ్రంగా గాయపడి మృతి చెందిన యువకుడితో పాటు ప్రమాదంలో వైద్యశాల్లో చికిత్స పొందుతున్న మరో ముగ్గురు యువకుల కుటుంబాలకు అఖిల భారత యాదవ మహాసంఘం నాయకులు ఒక్కొక్కరికి రూ. 1,05,000 చొప్పున యాదవ మహా సభ రాష్ట్ర నాయకుడు బొడ్డు రమేశ్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం సోమవారం అందజేశారు. ఇటీవల శివాలయం రోడ్డులో ఓ భవనం వద్ద కట్టిన ఫ్లెక్సీ దించుతూ ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై నలుగురు యువకులు తీవ్రంగా గాయపడి వైద్యశాలల్లో చికిత్స పొందుతూ వారిలో ఒకరైన జొన్నలగడ్డ పృథ్వీనాథ్ చికిత్సపొందుతూ కొద్దిరోజుల క్రితం మృతి చెందాడు. బాధితుల కుటుంబాలకు ఆర్థిక సాయం చేయాలన్న ఉద్దేశంతో సంఘం నాయకులు, సభ్యుల సహకారంతో నలుగురికి రూ.4,20,000 అందజేశామని యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దిబోయిన శ్రీనివాసరావు తెలిపారు. రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వీర్లనాని, రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ గొరిపర్తి శ్రీనివాసరావు, నున్న మాజీ సర్పంచ్, విజయవా డరూరల్ మండలపరిషత్ మాజీ అధ్యక్షుడు జీతం శ్రీనివాసరావు పాల్గొని సహాయం అందజేశారు.

వైద్య కళాశాలల ప్రైవేటీకరణ విరమించుకోవాలి

విశాలాంధ్ర - ఘంటసాల : అన్ని వర్గాల వారికి ఉపయోగకరంగా ఉన్న వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ అంశాన్ని విరమించు కోవాలని సోమవారం జడ్పీటీసీ తుమ్మల మురళీ కృష్ణ అన్నారు. మండల పరిధిలోని గోగినేనిపాలెంలో మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు ఆధ్వర్యంలో మండల వైఎస్సార్సీపీ అధ్యక్షులు వేమూరి వెంకట్రావు, గ్రామ సర్పంచ్ కుంపటి సుశీల, వైఎస్సార్సీపీ నేత, ఏఎంసీ మాజీ డైరెక్టర్ కుంపటి శరత్ బాబుల పర్యవేక్షణలో వైద్య కళాశాలు ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో అందరికీ అందుబాటులో ఉండేలా నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్థాపించిన వైద్య కాలేజీలను కక్ష సాధింపు చర్యలు, పేద, మధ్య తరగతి కుటుంబాల్లో డాక్టర్లు అయ్యే విద్యార్థుల కలలను కలగానే మిల్చిందుకు కుటిల యత్నాలు జరుగుతున్నాయన్నారు. మెడికల్ కాలేజీలను పూర్తి చేయడానికి ప్రైవేటీకరణ పేరుతో బడుగు బలహీన వర్గాల ప్రజలను దోచుకోవాలని, విద్యను దూరం చేయాలని చూస్తే వైఎస్సార్సీపీ ఆయా ప్రజలకు అండగా నిలిస్తుందన్నారు. సర్పంచ్ కుంపటి సుశీల సంతకాలు చేయగా పార్టీ నేతలు. కార్యకర్తలు, మహిళలు, యువత. గ్రామస్తులు కోటి సంతకాల సేకరణలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉప సర్పంచ్ గణపనేని వెంకటేశ్వరరావు, వార్డు సభ్యులు కె.బసవయ్య. కె. రాజ్యలక్ష్మి, కార్యకర్తలు కె.రాము, కె.పోతురాజు, కె.లక్ష్మణ్, కె.కోటినాగులు, పి.కిషోర్, సీహెచ్.రాము, సీహెచ్.అనిల్, ఎ.నాగరాజు, కె.రమేష్, కె.శ్రీనివాసరావు, కె.నాగార్జున, పి.బాల నాగరాజు, కె.కోటేశ్వరరావు, డి.వంశీ, ఎన్.బెనర్జీ, ఆకురాతి భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

సహకార సంఘాల ఉద్యోగుల నిరసన ధర్నా

విశాలాంధ్ర-పెదపారుపూడి : సహకార సంఘాల ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ గుడివాడ కేడిసిసి బ్యాంక్ బజార్ బ్రాంచ్ వద్ద ఆ సంఘాల యూనియన్ జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యోగుల నిరసన ధర్నా సోమవారం నిర్వహించినట్లు పెదపారుపూడి పిఎసిఎస్ సొసైటీ సెక్రటరీ, ఏపీపీఎస్ యూనియన్ కృష్ణా? జిల్లా యూనిట్ కార్య నిర్వాహక సభ్యులు అడవి నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ ఉద్యోగుల గ్రాడ్యుటీ చట్టం, 36 జీవోలను అమలు చేయాలని, రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలకు పెంచాలని, 2019 తర్వాత చేరిన ఉద్యోగులను రెగ్యులరైజేషన్ చేయాలని, తదితర డిమాండ్లతో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులందరూ 5వ తేదీ నుండి పలు విధాలుగా నిరసనలు ధర్నాలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు సురేష్ బాబు, మణికంఠ, గాయత్రి, కుమారి, వెంకటేశ్వరరావు, విజ్జ నారాయణ, తదితరులు పాల్గొన్నారని సెక్రెటరీ వివరించారు.

పదిలో నూరు శాతం ఉత్తీర్ణతకు కృషి సల్పాలి

విశాలాంధ్ర-కూచిపూడి : ఈ విద్యా సంవత్సరంలో కూడా పదవ తరగతిలో నూరు శాతంఉత్తీర్ణతకు విద్యార్థులు సమాయత్తమవ్వాలని మండల విద్యాశాఖ అధికారి-1 ఏ. భాను ప్రకాష్ విద్యార్థులకు హితబోధ చేశారు. మొవ్వ మండలంలోని పెదముత్తేవి శ్రీ లక్ష్మీపతి స్వామి విద్యా విహార్ సంస్కృత విద్యాలయంనుసోమవారం పరిశీలించి పదవ తరగతి విద్యార్థులకు ప్రేరణ కల్పించారు. గత విద్యా సంవత్సరంలో స్కూల్ ఫస్ట్ 565మార్కులురాగా,ఈ విద్యా సంవత్సరంలో గత ఏడాది మార్కులను అధిగమించి580 మార్కులు వరకు తెచ్చుకొన్న విద్యార్థికి వ్యక్తిగతంగా ప్రోత్సాహక బహుమతిఅందజేస్తారని పేర్కొన్నారు. అంతకు ముందుగా పాఠశాల లోనే విద్యార్థుల సంఖ్యలను వనరులను గురించి ప్రధానోపాధ్యాయురాలు కే మాధవి ద్వారా వివరాలు సేకరించారు. వీరితోపాటు సి.ఆర్.పి.లు సిహెచ్ నాగరాజు, తాతా సమర్పణ రావు పాల్గొన్నారు.

సహకార ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-ఘంటసాల : సహకార ఉద్యోగుల సమస్యల పరిశీలించాలని ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ మండల నాయకులు తుమ్మల ఆదినారాయణ, కొణతం రామకృష్ణ తెలిపారు. సహకార ఉద్యోగుల సమస్యల పరిశీలించాలని కోరుతూ. ఏఐబీఈఏ సీఐటీయు సంయుక్త పిలుపు మేరకు కొడాలి, శ్రీకాకుళం, కొత్తపల్లి, ఘంటసాల, పి ఎస్ ఎస్ల ఉద్యోగులు సోమవారం వరకు ధర్నా నిర్వహించారు. వారు మాట్లాడుతూ రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలు పెంచాలని, 2019 తరువాత జాయిన్ అయిన ఉద్యోగులకు వేతన సవరణను వెంటనే చేపట్టాలన్నారు. సహకార ఉద్యోగులందరికీ 2019 ,2024 వేతన సవరణ వెంటనే చేపట్టాలన్నారు. అదేవిధంగా డ్యూటీ పద్దులను రద్దు చేయాలన్నారు. ఆరోగ్య భీమా కల్పించాలన్నారు. అదేవిధంగా డిఎల్ఎస్ఎల్ ద్వారా నిరవధికంగా జీతభత్యాలు చెల్లించాలన్నారు. జీవో నెంబర్ 36 ను వెంటనే పూర్తిగా అమలు పరచాలని డిమాండ్ చేశారు . సహకార ఉద్యోగులు సంఘ నాయకులు పి వెంకట్రావు, జె సతీష్ ,ఏ శివ పార్వతి, కే శ్రీనివాసరావు, ఎం. అర్జున రావు కే శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-తిరువూరు: సీపీఐ తిరువూరు నగర కమిటీ సమావేశం సోమవారం సుంకర వీరభద్రరావు భవనంలో కామ్రేడ్ బాణాల అశోక్ అధ్యక్షతన సమావేశం జరిగింది. సమావేశంలో పార్టీ బలోపేతం, శతభిషేకోత్సవాల ముగింపు కార్యక్రమాల విజయవంతం, సభ్యత్వ రీన్యూవల్ తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తూము కృష్ణయ్య, సీపీఐ పట్టణ కార్యదర్శి మాలపాటి ఉదయ్ మాట్లాడుతూ డిసెంబర్ 22న తిరువూరులో జరగనున్న ప్రదర్శన, బహిరంగ సభ పార్టీకి అత్యంత కీలకమని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి పార్టీ కార్యకర్తలు, నాయకులు, సానుభూతిపరులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. పార్టీ శతభిషేకోత్సవాల ముగింపు సభ చారిత్రాత్మకంగా నిలవాలన్నారు. అలాగే డిసెంబర్ 12న సుంకర వీరభద్రరావు జయంతిని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు ప్రారంభించాలని సూచించారు. పార్టీ ఆదర్శాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి సభ్యుడు ముందుండాలని, గ్రామస్థాయి నుంచే ఉద్యమాలను చురుకుగా కొనసాగించాలని వారు ప్రత్యేకించి సూచించారు. సభ్యత్వ రెన్యూవల్‌ను డిసెంబర్ చివరి తేదీకి ముందు పూర్తి చేయాలని, ప్రతి వార్డు, ప్రతి గ్రామంలో సభ్యుల సంఖ్య పెరగడం పార్టీ బలం పెరిగినట్లు భావించాలన్నారు. సమావేశంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఎస్కే నాగుల్ మీరా, వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి చిలుకూరు వెంకటేశ్వరరావు, ఎన్టీఆర్ జిల్లా ఏఐవైఎఫ్ అధ్యక్షుడు షేక్ సుభాని, అయినాల ముత్తయ్య, గురుబ్రహ్మం, ఎస్కే మస్తాన్, పాలకుర్తి సునీల్, మేడిపల్లి నరసింహారావు, పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు. పార్టీ కార్యకర్తలు ప్రజా సమస్యలపై మరింత చురుకుగా పనిచేయాలని నాయకులు సూచించారు.

సమస్యల సాధనకు ఆందోళన

విశాలాంధ్ర- విస్సన్నపేట : సహకారసంఘ ఉద్యోగులు, కార్యదర్శులు, సిబ్బంది ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ, సోమవారం సహకారసంఘాల అధికారులు, సిబ్బంది స్థానిక కేడీసీసీ బ్యాంకు ఆవరణలో ఆందోళన చేపట్టారు. బ్యాంకు శాఖ ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించి, సమస్యలపై నినాదాలిచ్చారు. సహకార ఉద్యోగుల సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లినేని రఘురాం మాట్లాడుతూ, సహకార వ్యవస్థలో పనిచేస్తున్న ఉద్యోగుల పదవీవిరమణను 62 సంవత్సరాలకు పెంచాలని, ఆరేళ్ల క్రితం ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెం.36ను ఇప్పటికైనా అమలు చేయాలని కోరారు. జీవితకాలం పనిచేస్తూ, పదవీవిరమణ పొందిన సిబ్బందికి పింఛను సదుపాయం కల్పించాలని, ఉద్యోగులకు భీమా మొత్తాన్ని పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆయనతోపాటు జిల్లా కమిటీ సభ్యుడు కందిమళ్ల శ్రీరామ్మూర్తి, విస్సన్నపేట యూనిట్ నిర్వాహకులు చెరకు ఆంజనేయులు, బ్యాంకు పరిధిలోని 11 సహకార సంఘాల కార్యదర్శులు, సిబ్బంది, ఈ ఆందోళనలో పాల్గొన్నారు.

సహకార సంఘ ఉద్యోగుల ఆందోళన

విశాలాంధ్ర-తిరువూరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ ఐక్యవేదిక ఆధ్వర్యంలో సోమవారం తిరువూరులో సహకార సంఘ ఉద్యోగులు ఉగ్రరూపంలో ఆందోళన చేపట్టారు. సహకార బ్యాంక్ బ్రాంచ్ వద్ద పెద్ద సంఖ్యలో ఉద్యోగులు హాజరై ధర్నా నిర్వహించారు. ఉద్యోగులు 2014-2019 సంవత్సరాలకు సంబంధించిన రెండు పీఆర్సీలు ఇప్పటివరకు ప్రభుత్వం విడుదల చేయకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే, ఎటువంటి ఆలస్యం లేకుండా ఈ రెండు పీఆర్సీలను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని గట్టిగా డిమాండ్ చేశారు. పీఆర్సీల అమలు ఆలస్యమవడంతో వేలాది మంది సహకార సంఘ ఉద్యోగులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు పేర్కొన్నారు. అలాగే 1-4-2019 నుంచి గ్రాట్యుటీ చట్టం ప్రకారం ఉద్యోగులకు లభించాల్సిన ప్రయోజనాలను అమలు చేయాలని కోరారు. పలువురు ఉద్యోగులు తమ సేవలను దశాబ్దాలుగా అందిస్తున్నప్పటికీ, గ్రాట్యుటీ హక్కులను ఇంకా అందించకపోవడం అన్యాయమని వారు వాపోయారు. పెండింగ్‌లో ఉన్న ఇతర డిమాండ్లన్నిటినీ ప్రభుత్వం వెంటనే తీర్చాలని, లేకపోతే ఆందోళన మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ధర్నాకు జేఏసీ నాయకుడు బొల్లినేని రఘురాం రావు నేతృత్వం వహించారు. బ్రాంచ్ ఆర్గనైజర్ గద్దే ప్రసాద్, సీఈవోలు నన్నపనేని రమణ, కోలా సూర్యరావు, వేముల కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. ఎనిమిది సంఘాల తరఫున తాళాలు వేసి బ్రాంచ్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు.

అంబేద్కర్ ఆదర్శాలు దేశానికి మార్గనిర్దేశం

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : భారత రాజ్యాంగ నిర్మాతగా డాక్టర్ అంబేద్కర్‌దార్శనిక పాత్రను, జ్ఞానం, విద్య,సామాజిక సంస్కరణలపై ఆయనకున్న అచంచలమైన నిబద్ధతకు నిదర్శనం అని డిఆర్ఎం మోహిత్ సోనాకియా కొనియాడారు. భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా సోమవారం డివిజనల్ కార్యాలయం వద్ద ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిఆర్ఎం మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, గొప్ప పండితుడు, సామాజిక సంస్కర్త, సామాజిక న్యాయం యొక్క ఛాంపియన్ అన్నారు. ఆధునిక భారతదేశాన్ని రూపొందించడంలో అంబేద్కర్ చేసిన అమూల్యమైన కృషి ఎనలేనిదన్నారు. భారత రాజ్యాంగ నిర్మాతగా డాక్టర్ అంబేద్కర్ దార్శ నిక పాత్రను, జ్ఞానం, విద్య,సామాజిక సంస్కరణల పట్ల ఆయనకున్న అచంచలమైన నిబద్ధతను ప్రముఖంగా ప్రస్తావించారు. ఆయన ఆదర్శాలు దేశానికి మార్గనిర్దేశం చేస్తూనే ఉన్నాయని, ప్రజా సేవకులు తమ వృత్తిపరమైన, వ్యక్తిగత జీవితాల్లో రాజ్యాంగ విలువలను నిలబెట్టడానికి ప్రేరణనిస్తాయన్నారు. కార్యక్రమంలో అదనపు డివిజనల్ రైల్వే మేనేజర్‌లు (ఇన్ఫ్రాస్ట్రక్చర్) పి.ఇ. ఎడ్విన్, శ్రీనివాసరావు కొండా (ఆపరేషన్స్), అన్ని శాఖల అధికారులు, ఇతర అధికారులు, ట్రేడ్ యూనియన్లు, సంఘాలు, సిబ్బంది, పాల్గొన్నారు.

సహకార సంఘ ఉద్యోగుల డిమాండ్లను నెరవేర్చాలి

సహకార సంఘ ఉద్యోగుల ఆర్గనైజర్ నెమలిపురి వెంకట్రావు

విశాలాంధ్ర -వీరులపాడు : తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని జీవో నెంబర్ 36ను వెంటనే అమలు చేయాలని కృష్ణాజిల్లా కేంద్ర సహకార బ్యాంకు పెద్దాపురం శాఖ ఉద్యోగ సంఘం శాఖ ఆర్గనైజర్ నెమలిపురి వెంకట్రావు అన్నారు. మండలంలోని అన్ని సహకార సంఘాల ఉద్యోగులు రాష్ట్ర యూని యన్ పిలుపు మేరకు సోయవారం పెద్దాపురం కెడిసిసి బ్యాంకు నందు తమ నిరసన తెలియజేసి తదనంతరం నందిగామ శాసన సభ్యురాలు మరియు ప్రభుత్వ విప్ శ్రీమతి తంగిరాల సౌమ్యకు తమ డిమాండ్స్ పై మెమొరాండం సమర్పించారు. జిఓ 36 అమలు చేయాలని, గ్రాట్యుటీ స్కీమ్ అమలు చేయాలని, 2019 తదుపరి సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలు చేయాలని, న్యాయమైనా డిమాండ్ల పరిష్కారం కాకపోతే పోరాటం ఉధృతం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి పరిధిలోని సంఘముల సి ఇ ఓ లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

యువ మేధతో నవ ఆవిష్కరణలు

- ఆర్‌టీఐహెచ్ తోడ్పాటుతో పరిశ్రమల ఏర్పాటు
- ఇన్‌ఛార్జ్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ

విశాలాంధ్ర-విజయవాడ: యువ మేధస్సు నవ ఆవిష్కరణలకు దోహదం చేస్తోందని రతన్ టాటా ఇన్నొవేషన్ హబ్ (ఆర్‌టీఐహెచ్) తోడ్పాటుతో పరిశ్రమల ఏర్పాటు దిశగా అడుగులు పడుతున్నాయని ఇన్‌ఛార్జ్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్-విజయవాడ స్పోక్ ఆధ్వర్యంలో ఇగ్నైట్ సెల్‌లో యువత వివిధ సమస్యలకు చూపిన సాంకేతిక పరిష్కారాలను ప్రదర్శించారు. ప్రస్తుతం మార్కెట్లో ఉన్న మోడళ్ల కంటే 60 శాతం తక్కువ ఖర్చుతో అందుబాటులో ఉండే ప్రోస్తెటిక్ చేతిని విషు? అసిస్టివ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రదర్శించింది. అదేవిధంగా ఎస్ఆర్ఎం వర్సిటీ-టీమ్ స్కైవర్క్స్ బృందం స్వయం నియంత్రిత డ్రోన్ లాస్ట్-మైల్ డెలివరీ వ్యవస్థను ప్రదర్శించింది. మారిస్ స్టెల్లా కళాశాల విద్యార్థులు సామాజిక ప్రభావం కలిగించే పలు సాంకేతికతలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ యువ ఆవిష్కర్తలు, విద్యార్థి పరిశోధకులను ఆర్‌టీఐహెచ్‌తో పాటు కలెక్టరేట్‌లోని ఇగ్నైట్ విభాగం ప్రోత్సహిస్తోందని, రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనను వేగవంతం చేసేందుకు ఈ చర్యలు దోహదం చేస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలోప్రోగ్రామ్ అసోసియేట్స్ జి.సుజాత, సౌమ్యా మనోజ్, ఆర్‌టీఐహెచ్ సీఈవో జి.కృష?న్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఫిర్యాదును అధికారులే పరిశీలించాలి

నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : పీజీఆర్ఎస్ ద్వారా వచ్చిన ఫిర్యాదులకు శాశ్వతమైన పరిష్కారాలు అందించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. స్థానిక వీఎంసీ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో కమిషనర్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహించి ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ప్రధాన కార్యాలయం, జోనల్ కార్యాలయాల్లో జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పరిశీలిస్తూ గతవారం జరిగిన పీజీఆర్ఎస్‌లో పరిష్కరించిన దరఖాస్తులపై అధికారులతో సమీక్షించారు. మున్సిపల్ సేవల కోసం ప్రత్యేకంగా రూపొందించిన పురమిత్ర యాప్‌లో స్వీకరించిన ఫిర్యాదులను అధికారులు పరిష్కరించిన తీరును పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎప్పటికప్పుడు పురమిత్ర ఫిర్యాదులను పరిష్కరించాలని ఆదేశించారు. పరిష్కరించిన ప్రతి ఫిర్యాదుకు నాణ్యమైన, శాశ్వతమైన పరిష్కారం చూపాలని, ప్రజలకు సమస్యల పరిష్కారం చూపించాలే తప్ప వేరే శాఖపై సమస్యను మళ్లించరాదని హెచ్చరించారు. శాఖలన్నీ సమన్వయంతో పని చేయాలని వచ్చిన ప్రతి ఫిర్యాదు శాఖల సమన్వయంతో పరిష్కరించాలని అన్నారు. ప్రతి ఫిర్యాదును స్వయంగా పరిశీలించి శాశ్వత పరిష్కారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని సంబంధిత అధికారులు కమిషనర్‌కు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ డా.చంద్రశేఖర్, సీఎంవోహెచ్ డా.అర్జునరావు, సీసీపీ కె.సంజయ్ రత్నకుమార్, డిప్యూటీ కమిషనర్ సృజన, ఎస్టేట్ ఆఫీసర్ శ్రీధర్, ఈఈలు చంద్రశేఖర్, శ్రీనివాస్, ప్రభాకర్, బయోలజీస్ట్ కామేశ్వరరావు, హార్టికల్చర్ డీడీ చంద్రశేఖర్, డిఎఫ్ఓ మాల్యాద్రి, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డా.సోమశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

మన హస్తకళా వైభవం..సాంస్కృతిక సౌరభం

- ఈ నెల 8 నుంచి 14వ తేదీ వరకు జాతీయ హస్తకళా వారోత్సవాలు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : మన హస్తకళా వైభవం.. సాంస్కృతిక సౌరభాలకు నెలవని హస్తకళలు, కళాకారు లను ప్రోత్సహించేందుకు, సాధికారత కల్పించేందుకు ప్రభుత్వం వినూత్న కార్యక్రమాలతో కృషిచేస్తోందని, ఇందులో భాగంగా ఈ నెల 8 నుంచి 14 వరకు జాతీయ హస్తకళా వారోత్సవాల్లో భాగంగా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ (ఏపీహెచ్‌డీసీ) ఛైర్మన్ డా. పసుపులేటి హరిప్రసాద్ తెలిపారు. సోమవారం గాంధీనగర్ నగరంలోని లేపాక్షి ఎంపోరియంలో ఆయన మాట్లాడుతూ జాతీయ హస్తకళా వారోత్సవాల్లో భాగంగా ఏపీహెచ్‌డీసీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 10న వైఎస్ఆర్ కడప జిల్లా, వోనిపెంటలో గురుశిష్య హస్త్‌శిల్ప్ ప్రశిక్షణ్ ప్రోగ్రామ్ (జీఎస్‌హెచ్‌పీపీ) ద్వారా 30 మంది ఇత్తడి, కంచులోహపు హస్త కళాకారులకు శిక్షణ ప్రారంభమవుతుందన్నారు. ఈ నెల 12న పల్నాడు జిల్లా, దుర్గిలో 30 మంది కళాకారులకు డిజైన్ అభివృద్ధి వర్క్‌షాప్,13న తిరుపతి జిల్లా, మాధవమాల, శ్రీకాళహస్తిలో కలప చెక్క కళాకారులకు టూల్ కిట్ల పంపిణీ, 14న అనకాపల్లి జిల్లా, కె.డి.పేటలో 50 మంది కళాకారులకు టూల్‌కిట్ల పంపిణీ, డిసెంబర్ 15-21లో రాజమహేంద్రవరంలో 40 మంది కళాకారులతో ఏడు రోజుల గాంధీ శిల్ప్ బజార్, 17న నంద్యాల జిల్లా, ఆళ్లగడ్డలో 50 మంది శిలా శిల్పకళాకారులకు టూల్‌కిట్ల పంపిణీ ఉంటుందన్నారు. డి.శివమ్మ (తోలుబొమ్మలాట, శిల్పగురు అవార్డు), గోర్స సంతోష్ (ఏటికొప్పాక బొమ్మలు, జాతీయ అవార్డు 2024, పి.విజయలక్ష్మి (కలంకారి హ్యాండ్ పెయింటింగ్, జాతీయ హస్తకళా అవార్డు 2023)లు గౌరవ రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డులు అందుకోనున్నట్లు వివరించారు. గౌరవ ప్రధానమంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రితో పాటు మంత్రి ఎస్. సవిత, చేనేత, హస్తకళల గౌరవ సలహాదారు సుచిత్రా ఎల్లా, అధికారులు రాష్ట్రంలో హస్తకళల అభివృద్ధికి, హస్తకళాకారుల సంక్షేమానికి విశేష కృషిచేస్తున్నారని, ఇందుకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ వీసీ అండ్ ఎండీ ఎం.విశ్వ, లేపాక్షి ఓఎస్‌డీ ఐవీ లక్ష్మీనాథ్, ఎంపోరియం మేనేజర్ ఎం.సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్జీఎఫ్ఐ ఫెన్సింగ్ పోటీలకు విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర-వీరులపాడు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పాఠశాల క్రీడా సామాఖ్యా అండర్ 14 బాల, బాలికల ఫెన్సింగ్ పోటీలకు ఏకత్వా పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల వ్యాయమ విద్యా విభాగాధి పతి, ఫెన్సింగ్ శిక్షకులు విజయ్ కుమార్ గోగుల ముడి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ ఇటీవలే విజయవాడలోని పడమట ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహించిన ఎంపికలలో జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనపరిచి విజేతగా నిలిచి నెల్లూరు జిల్లాలోని బుచ్చిరెడ్డి పాలెంలో డిసెంబర్ 9న నుండి 11వ తేదీ వరకు జరగ బోయే రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పోటీలకు ఎంపికయ్యారని అన్నారు. రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ఫౌండర్, డైరెక్టర్ డాక్టర్ అమరనేని మనోజ్ ఘనంగా సన్మానించిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ అమరనేను సింధూర, ఉపప్రధానోపాధ్యాయులు ఐశ్వర్య సంబశివన్ విద్యార్థులు పాల్గొన్నారు.

11న మండల పరిషత్తు అధ్యక్ష ఎన్నిక

విశాలాంధ్ర- విస్సన్నపేట : ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విస్సన్నపేట మండలపరిషత్తు అధ్యక్ష ఎన్నిక ఈనెల 11వ తేదీ మధ్యాహ్నం 11గంటలకు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సిహెచ్.చిన్నరాట్నాలు తెలిపారు.

ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ

విశాలాంధ్ర-వీరులపాడు: ఉపాధి హామీ పనులలో పారదర్శకత నిధుల వినియోగంపై ప్రజలకు అవగాహన కలిగించడమే గ్రామసభల ముఖ్య ఉద్దేశం అని ఏపీఎం వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని నరసింహారావు పాలెం గ్రామంలో సోమవారం గ్రామవార్డు సచివాల యాల ప్రత్యేక అధికారి ఐ వి రామారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో 2024బి2025 సంవత్సరంలో జరిగిన ఉపాధి హామీ పనులు, నిర్దేశించిన లక్ష్యాలు తదితర అంశాలపై సామాజిక తనిఖీలు నిర్వహించారు. ఈ గ్రామ సభలో గ్రామస్థాయిలో జరిగే పనులలో పారదర్శకత, జవాబుదారీతనం, మరియు నిధుల సక్రమ వినియోగాన్ని నిర్ధారించడానికి గ్రామసభ నిర్వహించడం జరిగిందని ఏపిఎం వెంకటేశ్వరావు తెలియజేశారు. ఈ పథకం అమలులో లోపాలను సరిదిద్దడానికి, ప్రజలకు జవాబుదారీతనాన్ని పెంచడానికి సహాయపడుతుంది అని తెలియజేస్తూ ప్రజలకు ఉపాధి హామీపై అవగాహన కలగడానికి కొన్ని అంశాలను తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రిసోర్స్ పర్సన్ కనకారావు జిల్లా రిసోర్స్ పర్సన్ జిల్లా శ్యామ్ , గ్రామ సర్పంచి బొమ్మిశెట్టి దుర్గాదేవి, కూటమి నాయకులు బొమ్మిశెట్టి భాస్కరరావు, జంపాల శ్రీనువాసరావు, మాజీ సర్పంచులు, బి ఫ్ టి కే రవికుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ ఎం కళ్యాణి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గురునానక్ కాలనీలో బేకర్స్ ఫన్ ప్రారంభం

- సీనియర్ ఐఏఎస్ అధికారి నారాయణ్ భరత్ గుప్తా, డాక్టర్ ప్రమోద్ చలసాని

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): నగరంలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న గురునానక్ నగర్ కాలనీ ప్రాంత వాసులకు బేకర్స్ ఫన్ నుంచి తాజా బేకరీ ఫుడ్స్, క్రిస్మస్, కొత్త సంవత్సర కేకులు విభిన్న రుచులలో ఇక మీదట అందుబాటులో ఉంటాయని డైరెక్టరేట్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్, సీనియర్ ఐఏఎస్ అధికారి నారాయణ్ భరత్ గుప్తా చెప్పారు. గురునానక్ నగర్ కాలనీలో కొత్తగా ఏర్పాటుచేసిన బేకర్స్ ఫన్‌ను ఆయన ప్రారంభించారు. బర్త్ డే కేకులు, యానివర్సరీలు, ఇలా ఏ సందరానికైనా సరిపోయే వివిధ రకాల కేకులు ఇక్కడ అందుబాటులో ఉంటాయని, పిల్లల నుంచి పెద్దల వరకు అందరికీ నచ్చే ఫ్లేవర్లు ఇక్కడ ఎంచుకోవచ్చని బేకర్స్ ఫన్ డైరెక్టర్ శేషు అన్నారు. ఇప్పటికే కానూరులో తమ శాఖ ఒకటి ఉండగా, ఇప్పుడు గురునానక్ నగర్ కాలనీలో రెండోది ఏర్పాటుచేసినట్లు చెప్పారు. నగరానికి చెందిన ప్రముఖ న్యూరో సైకియాట్రిస్ట్ డాక్టర్ ప్రమోద్ చలసాని మాట్లాడుతూ, ఈ ప్రాంతంలో ఇప్పటివరకు మంచి బ్రాండెడ్ బేకరీ లేదన్న లోటు ఉండేదని, ఇప్పుడు బేకర్స్ ఫన్ రాకతో అది కూడా తీరిందని తెలిపారు. ఫ్రాంచైజీ యజమాని, పొన్నూరుకు చెందిన దంతవైద్య నిపుణుడు డాక్టర్ బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

ఫోటో నేమ్: సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో డా.కె.మాధురి (08విపిటి04)

నిబంధనల అమలులో అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర- విస్సన్నపేట : ఈనెల 11వ తేదీన నిర్వహించనున్న విస్సన్నపేట మండలపరిషత్తు అధ్యక్ష ఎన్నికల్లో అధికారులు, సిబ్బంది నిబంధనల అమలులో అప్రమత్తంగా వ్యవహరించాలని తిరువూరు ఆర్డీవో డా.కె.మాధురి అన్నారు. ఈ ఎన్నిక సందర్భంగా సోమవారం సాయంత్రం స్థానిక వెలుగు సమావేశమందిరంలో అన్ని శాఖల అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నిక నిర్వహించే సమావేశమందిరంలో కుర్చీల ఏర్పాటు విధానం, ఎన్నికకు అవసరమైన సభ్యుల సంఖ్య, విద్యుత్, వైద్యం, చట్టపరమైన చర్యలపై ఆమె అధికారులకు పలు సూచనలు చేశారు.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

మీ కోసం అర్జీలను సత్వరమే పరిష్కరించండి

- ఇన్‌చార్జి కలెక్టర్ ఎస్. ఇలక్కియ

విశాలాంధ్ర -విజయవాడ: వివిధ సమస్యలపై మీ కోసంలో ప్రజలు పెట్టుకుంటున్న అర్జీలను సత్వరమే పరిష్కరించాలని ఇన్‌చార్జి కలెక్టర్ ఎస్ ఇలక్కియ సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో సోమవారం ప్రజల నుంచి అర్జీలను స్వీకరించిన అనంతరం ఆమె మాట్లాడుతూ అర్జీల పరిష్కారంలో జాప్యం ఉండరాదన్నారు. అర్జీదారుకు సత్వర, సంతృప్తికర పరిష్కారం లభించేలా చూడాలని అధికారులను ఆదేశించారు. 162 అర్జీలలో నేరుగా 96, ఆన్ లైన్ లో 66 అర్జీలు వచ్చాయని చెప్పారు. రెవెన్యూ శాఖకు అత్యధికంగా 65 అర్జీలు అందాయని చెప్పారు. పోలీసు శాఖకు 20, పురపాలన, పట్టణాభివృద్ధి శాఖ కు 26, పంచాయతీరాజ్ శాఖకు 10 ఫిర్యాదులు వచ్చాయన్నారు. విద్యాశాఖకు ఆరు, పౌరసరఫరాల శాఖకు 5, వైద్య ఆరోగ్య శాఖకు 4,సర్వే, ఏపీ సీపీడీసీఎల్, జల వనరుల శాఖలకు 3చొప్పున, ప్రజా రవాణా శాఖ (ఏపీఎస్ఆర్టీసీ), డిఆర్డిఏ, కార్మిక, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం శాఖలకు రెండు చొప్పున, గృహ నిర్మాణం, పశుసంవర్ధక శాఖ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంపులు, సహకార శాఖ, అటవీ, దేవాదాయ, ఐసిడిఎస్, బీసీ సంక్షేమం, అగ్నిమాపక శాఖలకు ఒక్కొక్కటి చొప్పున అర్జీలు అందినట్లు తెలిపారు. కార్య క్రమంలో డిఆర్ఓ ఎం.లక్ష్మీ నరసింహం, జడ్పీ సీఈవో కన్నమ నాయుడు, జిల్లా గ్రామ, అన్ని శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

రవికుమార్‌కు పరామర్శ

విశాలాంధ్ర-విజయవాడ: పార్టీ సీనియర్ నాయకుడు, 30 డివిజన్ కార్యదర్శి రవి కుమార్‌ను సీపీఐ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు పరామర్శించారు. గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఇంటికే పరిమితమైన రవికుమార్‌ను సోమవారం ఆయన కలిసి ధైర్యం చెప్పారు. పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని ప్రజా సమస్యలపై పోరాడేవారని గుర్తు చేశారు. అనుకోకుండా అనారోగ్యానికి గురి కావడం జరిగిందని రవికుమార్ త్వరగా కోలుకుని ప్రజా జీవితంలోకి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చీకటి సైదారావు పాల్గొన్నారు.

ఆకుతోటను పరామర్శించిన సీపీఐ నాయకులు

విశాలాంధ్ర - ఏ కొండూరు : ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గ ఏ కొండూరు మండల సీపీఐ సీనియర్ నాయకులు ఆకుతోట సత్య నారాయణ ఇటీవల కొండూరు మండల కేంద్రం వద్ద యాక్సిడెంట్ జరిగి విజయవాడలో ఓ. ప్రైవేట్ హాస్పటల్ నందు చికిత్స పొంది మాధవరం గ్రామంలో తన ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సత్య నారాయణను సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యవర్గ సభ్యుడు మేకల డేవిడ్, సీపీఐ ఏ కొండూరు మండల పార్టీ కార్యదర్శి ముచ్చింతల వెంకటేశ్వరరావు పరామర్శించారు. త్వరగా కోలుకొని పార్టీ కార్య క్రమంలో చురుకుగా పాల్గొని ఉద్యమ విస్తరణ కొరకు కృషి చేయాలని సూచించారు. పరామర్శించిన వారిలో సీపీఐ నాయకులు ఆరెంపుల సంసోను, సకుర్తి కుమారి తదితరులు ఉన్నారు.

లోక్ అదాలత్ సిద్ధాంతాలపై సమన్వయ సమావేశం

విశాలాంధ్ర-తిరువూరు: 13 డిసెంబర్‌న జరగబోయే లోక్ అదాలత్‌కు సంబంధించి సోమవారం తిరువూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో ప్రత్యేక సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఏ. సింధూర అధ్యక్షత వహించగా, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ కె.సూర్య తేజ పాల్గొన్నారు.బార్ అసోసియేషన్ సభ్యులు, పోలీస్ అధికారులు, బ్యాంకు ప్రతినిధులు, కోర్టు సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సమావేశంలో ప్రసంగించిన న్యాయ మూర్తులు తిరువూరు కోర్టు పరిధిలో పెండింగ్లో ఉన్న సివిల్, క్రిమినల్ కేసులను గుర్తించి, అవి రాజీ పరిష్కారాలకు అనుకూలంగా ఉన్నపక్షంలో 13 డిసెంబర్ లోక్ అదాలత్‌లో అధిక సంఖ్యలో పరిష్కరించే దిశగా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.అడ్వకేట్లు, పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది, బ్యాంకు అధికారులు తమ వంతు బాధ్యత గుర్తించి ముందస్తు సన్నాహాలు పూర్తి చేయాలని కోరారు.కోర్టు సిబ్బంది లోక్ అదాలత్‌కు సంబంధించిన ఏర్పాట్లు, కేసుల వర్గీకరణ పనుల్లో నిమగ్నమయ్యారు. కార్యక్రమంలో కోర్టు సిబ్బంది, బార్ అసోసియేషన్ సభ్యులు, పోలీస్ సిబ్బంది, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

బైక్ దొంగల అరెస్ట్

12 బుల్లెట్లు 3 బైక్ లు స్వాధీనం... డీసీపీ లక్ష్మీనారాయణ

విశాలాంధ్ర-నందిగామ: అంతరాష్ట్ర బైక్ దొంగలను చాకచక్యంగా పట్టుకున్న నందిగామ స్టేషన్ ఎస్ఐలు మోహన్‌రావు సూర్యవంశీలను రూరల్ డిసిపి అభినందించారు సోమ వారం నందిగామ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఇటీవల నందిగామతో పాటు పలు ప్రాంతాలలో బుల్లెట్ దొంగతనాలకు పాల్పడుతూ తప్పించుకుంటున్న దొంగలను అరెస్టు చేసి మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా రూరల్ డిసిపి లక్ష్మి నారాయణ మాట్లాడుతూ చెడు అలవాట్లకు బానిసై ఖరీదైన మోటర్ సైకిల్లు రాయల్ యమహా, బజాజ్ డొమైనర్ పలు రకాల ఖరీదైన మోటర్ సైకిల్ లను దొంగతనం చేసి తప్పించుకు తిరుగు తున్న ముద్దాయిలను పట్టుకొని విచారించగా వారే బైక్ దొంగలుగా నిర్ధారించుకొని సోమవారం అరెస్టు చేశారని వారి ద్వారా 26 లక్షల విలువైన 15 మోటార్ సైకిల్‌లను స్వాధీనం చేసుకొని ఐదుగురు ముద్దాయిలను మీడియా ముందు ప్రవేశపెట్టడం జరిగినట్లు తెలిపారు. కార్యక్రమంలో నందిగామ ఏసిపి తిలక్, స్టేషన్ హౌస్ ఆఫీసర్ నాయుడు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మహారాజశ్రీ విజయవాడ 2వ అదనపు జిల్లా జడ్జిగారి కోర్టులో

E.A.No.151 of 2025
In
E.P.No.5 of 2019
In
O.S.No.191 of 2013

బిట్వీన్:
రావినూతల వెంకట రమణయ్య - పిటిషనరు/డి.హెచ్.ఆర్.
అండ్
కొండవీటి రాధామోహనరావు - రెస్పాండెంటు/జె.డి.ఆర్.

టు,
కొండవీటి రాధామోహనరావు, S/o.సీతాపతిరావు, ప్లాటు నెం.28, రోడ్డు నెం.5, సెక్టారు-1, లోటస్ ల్యాండ్‌మార్క్, కేదారేశ్వరపేట, విజయవాడ-3.

పై నంబరులో జెడిఆర్ అయిన మీకు డి.హెచ్.ఆర్. దాఖలు చేసిన OR 21 R35 C.P.C. పిటిషనుపై ఈ ప్రకటన ద్వారా మీరు కోర్టువారి ఎదుట హాజరై ఆక్షేపణలు తెలుపుటకు శ్రీకోర్టు వారు ది.8-1-2026వ తేదీకి వాయిదా వేసినారు. కనుక మీరు స్వయంగాగానీ, న్యాయవాది ద్వారాగానీ పై తేదీన ఉదయం 10.30 గం||లకు హాజరై ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

వాయిదా : ది.8-1-2025
(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

ఎం.వి.రామారావు,
డి.హెచ్.ఆర్. పిటీషనరు తరపు న్యాయవాది,
విజయవాడ.
విజయవాడ, ది. 3-12-2025

CHANGE OF SURNAME

I, SAYYED SULEMAN (Old Name) S/o SYED ABUUL VAHEED residing at. D.No. 32-34-45/1, Maseed Road, Machavaram, Near SRR College. Vijayawada Rural, NTR District, Andhra Pradesh, India., have changed my Surname as SYED SULEMAN (New Name) S/o. SYED ABUUL VAHEED. Hereafter my Surname is known as SYED SULEMAN (New Name) S/o. SYED ABUUL VAHEED.

విశాలాంధ్ర
గుంటూరు జిల్లా

అబాకస్‌లో 'జైన్ హైస్కూల్' విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: విశ్వం ఎడ్యుటెక్ ఆధ్వర్యంలో స్థానిక సెంట్రల్ పబ్లిక్ స్కూల్‌లో జరిగిన గుంటూరు జోనల్ స్థాయి అబాకస్ కాంపిటీషన్లో సంగడిగుంటలోని జైన్ హైస్కూల్ విద్యార్థులు అద్వితీయ ప్రతిభను ప్రదర్శించి ప్రత్యేక గుర్తింపు సంపాదించారు. సోమవారం పాఠశాల ఆవరణలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో విజేతలను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జైన్ హై స్కూల్ డైరెక్టర్ డాక్టర్ మొహమ్మద్ మున్ను మాట్లాడుతూ "అభ్యాసమే శ్రేష్ఠతకు దారి. మా పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ప్రతిభను చాటడం మా సంస్థ ప్రతిష్టను మరింతగా పెంచిందన్నారు. ఇది వారి కృషి, ఉపాధ్యాయుల నిబద్ధత, తల్లిదండ్రుల విశ్వాసానికి నిదర్శనం అని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 45 పాఠశాలల నుండి 950 మంది విద్యార్థులు పోటీలో పాల్గొన్న విషయం వెల్లడిస్తూ, రెండో తరగతి విద్యార్థి రీషన్ స్టార్ జూనియర్స్ విభాగంలో రెండవ బహుమతి, ఐదో తరగతి విద్యార్థిని జి.శ్రావ్య సీనియర్ లెవెల్ విభాగంలో మొదటి బహుమతి సాధించారని డాక్టర్ మున్ను తెలిపారు. విద్యార్థుల ప్రతిభను వెలికితీయడానికి ఆధునిక బోధనా పద్ధతులు, వ్యక్తిగత శ్రద్ధ, పోటీ పరీక్షలపై ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపల్ పి.కనకదుర్గ, ఉపాధ్యాయులు, సుప్రియ, రిహానా, గాయత్రి ఇంకా ఇతర ఉపాధ్యాయులు ఉపాధ్యాయేతర సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

జిల్లా క్రాస్ కంట్రీ ఎంపికలు ప్రారంబించిన అఫ్రోజ్‌ఖాన్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక బీఆర్ స్టేడియంలో జిల్లా క్రాస్ కంట్రీ ఎంపికలు అథ్లెటిక్ అసోసియేషన్ ఆఫ్ గుంటూరు జిల్లా ఆధ్వర్యంలో సోమవారం జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా క్రీడాభివృద్ధి అధికారి పి.అఫ్రోజ్ ఖాన్ ఈ ఎంపికలను ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ జిల్లా ఎంపికలలో ప్రతిభను కనబరచి జిల్లా జట్టుకి ఎంపి కావాలని కోరారు. ఎంపికైన క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో పాల్గొని ప్రతిభ కనబరచి జిల్లాకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు. జిల్లా అథ్లెటిక్స్ సంఘం కార్యదర్శి జీవీఎస్ ప్రసాద్ మాట్లాడుతూ ఎంపికైన జట్టు కాకినాడలో ఈ నెల 24వ తేదీన జరిగే రాష్ట్ర స్థాయి క్రాస్ కంట్రీ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. జిల్లా ఎంపికల్లో జిల్లా నలుమూలల నుంచి క్రీడాకారులు పాల్గొన్నార న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అథ్లెటిక్స్ సంఘం సభ్యులు ఏవి ఆంజనేయులు, కె. అరుణ్ కుమార్, పిఈటీలు శరత్ బాబు, చక్రి, నాగరాజు, మోహన్, శాప్ అథ్లెటిక్స్ శిక్షకులు శివారెడ్డి, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ ఏజెంట్ జోజిబాబు మృతి

విశాలాంధ్ర-పొన్నూరు: అగ్రిగోల్డ్ యాజమాన్యం చేసిన మోసానికి కొన్ని వేల కుటుంబాలు ఆర్థికంగా పతనమయ్యాయిని, అనేకమంది మానసిక ఇబ్బంది పడుతూ గుండెపోటుతో మరణించారని అగ్రిగోల్డ్ బాధితుల సంక్షేమ సంఘం పొన్నూరు మండల కార్యదర్శి శేఖర్ బాబు అన్నారు. పొన్నూరు పట్టణానికి చెందిన చింత జోజి బాబు మృతి చెందారు. జ్యోతి బాబు అగ్రిగోల్డ్ కంపెనీకి అనేక మంది చేత డిపాజిట్ చేయించారని, డిపాజిట్లు చేసిన వ్యక్తులను అగ్రిగోల్డ్ యాజమాన్యం మోసం చేయడం వల్ల డిపాజిట్లు చేసిన వారు ఏజెంట్ అయిన చింత జ్యోతి బాబుని ఒత్తిడి చేయడం వలన ఆయన గుండెపోటుతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన మృతదేహాన్ని స్వగ్రామం జూపూడి గ్రామానికి తీసుకెళ్లి అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుమూర్తి రామకృష్ణ, కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడా సామాగ్రి అందజేత

విశాలాంధ్ర-తుళ్లూరు: విట్ యూనివర్సిటీ వ్యవస్థాపకులు, ఛాన్సలర్ డాక్టర్ జి. విశ్వనాథన్ 87వ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని సోమవారం విద్యార్థులకు క్రీడా సామాగ్రిని ఉచితంగా అందజేశారు. రాజధాని అమరావతి లోని విశ్వవిద్యాలయం దత్తత తీసుకున్న ఇనవోలులోని జెడ్పి హైస్కూల్, ఎల్ఈ స్కూల్, శాఖమూరు లోని ఎంపిపిఈ స్కూల్, వెలగపూడిలోని మోడల్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు క్రీడా సామగ్రిని అందజేశారు. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ (ఇన్-ఛార్జ్) డాక్టర్ పి.అరుల్మోళివర్మన్, రిజిస్ట్రార్ డాక్టర్ జగదీష్ చంద్ర ముదిగంటి, విద్యార్థి సంక్షేమ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఖదీర్ పాషా, ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ ఎన్.రామచంద్రరావు నేతృత్వంలోని అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

రాజధాని ప్రాంతంలో గ్రామకంఠాల పరిశీలన

విశాలాంధ్ర-తుళ్లూరు: రాజధాని అమరావతిలోని నేలపాడులో సిఆర్‌డిఎ అడిషనల్ కమిషనర్ ఏ.భార్గవ తేజ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె.ఎస్.భాగ్యరేఖ సోమవారం పరిశీలించారు. రాజధాని రైతుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్ర శేఖర్, మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్‌తో త్రి సభ్య కమిటీని ఏర్పాటు చేసింది. రైతుల సమస్యలపై ఇటీవల సమీక్ష సమావేశం నిర్వహించి గ్రామ కంఠాల సమస్యను నెలరోజుల్లో పరిష్కరిస్తామని చెప్పింది. ఈనేపథ్యంలో అధికారులు గ్రామ కంఠాలను పరిశీలించారు. గ్రామకంఠాల సమస్యల గురించి రైతులు, స్థానికులు అడిషనల్ కమిషనర్ కు వివరించారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు గుంటూరు సిటీ, కోబాల్డ్‌పేట 3వ లైను, హౌస్ నెం.5-58-19రు కాపురస్తులు బొడ్డు అమర్‌నాథ్ గారి భార్య బొడ్డు అంజనాదేవి గారి సంజాయిషీ పొంది యావన్మందికీ తెలియజేయునది-

నా క్లయింటు పేరిట గుంటూరు సిటీ, ఏటి అగ్రహారం 10వ లైను బాపతు డి.నెం.132/డి నందు చ.గ.88లు స్థలము అందలి డోరు నెం.26-34-22/5ఎ, అసెస్మెంట్ నెం. 43525 రుగా గల ఆర్‌సిసి డాబా యిల్లు కలదు. సదరాస్తి నా క్లయింటు పేరిటకు ది.16-08-2017న కోలవెన్ను వెంకట రమణరావు గారి నుండి విక్రయ దస్తావేజు నెం. 4898/2017 రుగా నల్లపాడు ఎస్ఆర్‌ఓ. నందు రిజిష్టరు కాబడినది. కాగా, పైన పేర్కొన్న దస్తావేజు మరియు మొదటి లింకు దస్తావేజు నెం. 1404/2015 ఒరిజినల్స్ నా క్లయింటు వద్దే కలవు. కానీ, లోవైనవు లింకు దస్తావేజులు అయినటువంటి ద.నెం.920/2005 (విక్రయ దస్తావేజు - నల్లపాడు ఎస్ఆర్‌ఓ), ద.నెం.169/1996 (విక్రయ దస్తావేజు - నల్లపాడు ఎస్ఆర్‌ఓ) మరియు ద.నెం.8214/1986 (విక్రయ దస్తావేజు గుంటూరు ఎస్ఆర్‌ఓ) ఒరిజినల్స్‌ను ఒక కవరులో పెట్టుకుని ది. 13-11-2025న గోరంట్ల నుండి నల్లపాడు సబ్ రిజిస్ట్రారు ఆఫీసునకు నా క్లయింటు ఆటోలో వెళ్లుచుండగా పోయినవి. సదరు లింకు దస్తావేజులు ఎవరికైనా దొరికిన యెడల నా క్లయింటుకు అందజేసి తగిన పారితోషికము పొందగలరు. అలాగే సదరాస్తి విషయమై ఎవరికైనా అభ్యంతరములు, ఆక్షేపణలు ఉన్న యెడల నాకు గానీ, నా క్లయింటుకు గానీ ఈ ప్రకటన ప్రచురితమైన తేదీ నుండి 15 రోజులలోగా తెలియజేయగలరు.

ఇట్లు: పులివర్తి శ్రీనివాస్, ఎం.ఎ., ఎం.ఎల్., ఎం.ఎల్.ఎం. అడ్వకేట్, చిరునామా: అరండల్‌పేట 6/4వ లైను, గుంటూరు, సెల్: 9885652296

CHANGE OF NAME & DOB

I, **K VASUNDHARA** spouse of No: **167778-R**, Rank: **Ex - PO, KAVULURI RAJA SEKHAR**, Indian Navy, R/o. H.No:11-520, Ambati Nagar, Yerrabalem Post, Mangalagiri Mdl, Guntur Dist - 522503, Andhra Pradesh, have changed my name from **K VASUNDHARA** to **KAVULURI VASUNDHARA** and my correct date of birth is **21-08-1971** but not 31-12-1971 vide affidavit dated 09-12-2025 before the First class Magistrate. Henceforth I will be called as **KAVULURI VASUNDHARA** (**DOB: 21-08-1971**) for all purposes.

HON'BLE HIGH COURT AMARAVATHI
W.P. No. 30646 / 2021

1)Sri Venigandla Srinivasa Rao, S/o. Ramaswamy, R/o.D.No.8-19, Rajivceter T.B.Sanitorium, Mangalagiri, Guntur Dist. D.No. 232/2, Ward No.1, H.No.1/43/A, Near Municipal High School, Sivalayam Street, Kothapeta, Mangalagiri, Guntur Dt.
2) Smt. Venigandla Jyothi, W/o. V. Srinivasa Rao, D.No.8-19, Rajiv Center, T.B. Sanitorium, Mangalagiri, Guntur Dt., Door No. 232/2, Ward No.1, H.No.1/43/A, Near Municipal High School, Sivalayam Street, Kothapeta, Mangalagiri, Guntur Dt.

It is also noticed that the petioner council has send Personal Notice to you and there is no response from you. Finally the Honarable High Court Amaravathi Directed the petioner advocate to issue paper notice as proof of services and directed to file the same within two weeks.

If you are absent the Hon'ble High Court will treat this matter in favour of Smt. Peram Kalpana, W/o.J. Ajaykumar, R/o.H.No.1-53, Shivalayam Back, Kothapeta Mangalagiri.

Smt. S.V. INDIRA, High Court Advocate, Enrolement No: 7066, Opp. Loyala College, JMD Complex, Vijayawada.

నిబంధనలు సడలించి పత్తి కొనుగోలు చేయాలి

రేపు సీసీఐ కార్యాలయం వద్ద ధర్నా జయప్రదం చేయాలని పిలుపు

విశాలాంధ్ర-పెదకాకాని: నిబంధనలు సడలించి రైతుల నుంచి పత్తిని కొనుగోలు చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి, పొన్నూరు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెదకాకాని లోని సీపీఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం తుఫాన్లు, అధిక వర్షాల కార ణంగా ప్రత్తి రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొన్నప్పటికీ సీసీఐ కఠిన నిబంధనలతో కొనుగోలు చేయకపోవడం వలన రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. రైతులకు మద్దతు ధరగా రాష్ట్ర ప్రభుత్వం రూ.8110లు ప్రకటించినా అధిక శాతం తేమ ఉందనే సాకుతో క్వింటాకు రూ.2 నుంచి 3వేలు తగ్గించి కొనటం వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, నష్టపోయిన వారికి ఇన్‌పుట్ సబ్సిడీ, బీమా పరిహారం ఇవ్వాలని, స్వామినాథన్ సిఫారసుల ప్రకారం క్వింటా రూ.12,000 మద్దతు ధరను కేంద్రం నిర్ణయించాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రత్తి దిగుమతులపై సుంకం జీవోను ఉపసంహరించుకోవడంతో పాటు, రవాణా ఛార్జీలు రాష్ట్ర ప్రభుత్వమే భరించాలన్నారు, ప్రత్తి పండించే ప్రాంతాలన్నింటిలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. గుంటూరులోని సీసీఐ కార్యాలయం వద్ద ఈ నెల 10వ తేదీన జరగనున్న ధర్నాలో జిల్లాలోని ప్రతి రైతులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దర్శి లింగారావు, బొట్టు శ్రీనివాసరావు, ఏలూరు అశోక్, బాబి పాల్గొన్నారు.

ఎస్టీయూ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా షేక్ బాజీ, శ్యాంబాబు

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: రాష్ట్రోపాధ్యాయ సంఘం గుంటూరు జిల్లా 79వ వార్షిక కౌన్సిల్ సమావేశం స్థానిక రెవెన్యూ కళ్యాణ మండపం నందు జిల్లా అధ్యక్షులు డి.పెదబాబు అధ్యక్షతన జరిగింది. ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ-సమాజం బాధ్యత అనే అంశంపై విద్యా సదస్సు జరిగినది. అనంతరం జరిగిన సమావేశంలో నూతన జిల్లా అధ్యక్షులుగా షేక్ బాజీ, ప్రధాన కార్యదర్శిగా వై.శ్యాంబాబు, ఆర్థిక కార్యదర్శిగా బి.హనుమంత ప్రసాద్, గౌరవ అధ్యక్షులుగా ఏ.వి.ప్రసాద్ బాబు, రాష్ట్ర కౌన్సిలర్లుగా డి.పెదబాబు, యస్.రామచంద్రయ్య, డి.కె.సుబ్బారెడ్డి, వి.ప్రసాదరావు, కె.జోజప్ప, జి.దేవరాజు, జి.మల్లికార్జునరావు, డి.ఎ.జోసఫ్ ఏకాగ్రీవంగా ఎన్నికైనారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు ఏఐఎస్టీయఫ్ జాతీయ ఆర్థిక కార్యదర్శి సీహెచ్ జోసెఫ్ సుధీర్ బాబు, ఎస్టీయూ ఏపీ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, సీపీఐ జిల్లా గుంటూరు కార్యదర్శి కోట మాల్యాద్రి తదితరులు హాజరైన ఈ కార్యక్రమానికి వి.బిక్షమయ్య ఎన్నికల నిర్వాహకులుగా వ్యవహరించారు. ఈ సమావేశమునకు జిల్లా కార్యవర్గ సభ్యులు, జిల్లా కౌన్సిలర్లు, మండల/ నగరపాలక/ పురపాలక శాఖల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయడం పట్ల జిల్లా శాఖ పక్షాన ధన్యవాదములు తెలిపారు.

అసంపూర్తి పనులపై నివేదిక ఇవ్వాలి : కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: నగరంలో వార్డుల వారీగా ప్రారంభించి, అసంపూర్తిగా ఉన్న అభివృద్ధి పనులపై సమగ్ర నివేదిక ఇవ్వాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం నవభారత్ నగర్, ఎస్వీఎన్ కాలనీ, గోరంట్ల, మేరీ ప్రియ నగర్, కాకాని రోడ్ తదితర ప్రాంతాల్లో పర్యటించి పారిశుధ్య, అభివృద్ధి పనులను పరిశీలించి, సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. నగరంలో పార్క్ ల అభివృద్ధి, సిసి రోడ్లు, డ్రైన్ల వంటి పలు అభివృద్ధి పనులకు సంబంధించి టెండర్ ద్వారా కాంట్రాక్టులు దక్కించుకొని, ఆయా పనులను కొంత మేర చేసి, అసంపూర్తిగా వదిలివేస్తున్నారని, దీనివలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తమ దృష్టికి తెస్తున్నారన్నారు. అసంపూర్తి పనులు చేసిన కాంట్రాక్టర్లకు నోటీసులు జారీ చేసి, తదుపరి చర్యలు తీసుకోవడంలో ఇంజనీరింగ్ అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేసి, వార్డ్ ల వారీగా అసంపూర్తిగా చేపట్టిన పనులు, ఆయా కాంట్రాక్టర్లపై తీసుకున్న చర్యలతో కూడిన సమగ్ర నివేదిక ఇవ్వాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పర్యటనలోన కార్పొరేటర్ వి.శ్రీరాం ప్రసాద్, డిఈఈలు కళ్యాణరావు, వెంకటరమణ, ఇంజినీరింగ్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

కేంద్రం విత్తన చట్టాన్ని ఉపసంహరించాలి: ప్రజా సంఘాలు

విశాలాంధ్ర-తాడేపల్లి : కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన విత్తన చట్టాన్ని ఉపసంహరించుకోవాలని ఎస్‌కేఎం పిలుపులో భాగంగా ఎంటిఎంసి పరిధిలోని వడ్డేశ్వరం జాతీయ రహదారి వద్ద సోమవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య మాట్లాడుతూ రైతంగానికి, వ్యవసాయ రంగానికి తీవ్ర నష్టం కలిగించే కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన విత్తన చట్టం 2025ను దేశవ్యాప్తంగా యావత్ రైతాంగం పూర్తిగా వ్యతిరేకిస్తుందన్నారు. కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాధాకృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన విత్తన చట్టం వలన భారతదేశ విత్తన రంగంపై, బహుళజాతి సంస్థల కార్పొరేట్ ఆధిపత్యాన్ని నెలకొల్పడానికి దారితీస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వంకాయలపాటి శివ నాగరాణి, రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకరరావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తాడేపల్లి మండల అధ్యక్షులు మోదుగుల శ్రీనివాసరెడ్డి, రాజధాని రైతు సంఘం నాయకులు ఈశ్వరరెడ్డి, రైతు నాయకులు దొంతిరెడ్డి వెంకటరెడ్డి, కౌలు రైతు సంఘం తాడేపల్లి మండల కార్యదర్శి పల్లె కృష్ణ, వీరాస్వామి, బక్కిరెడ్డి, ఎన్ విజయరాజు తదితరులు పాల్గొన్నారు.

స్క్రబ్ టైఫస్‌పై అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: జిల్లాలో స్క్రబ్ టైఫస్' జ్వరాల వలన మరణాలు సంభవించకుండా నిరంతరం అప్రమత్తంగా ఉంటూ వైద్య ఆరోగ్య శాఖను సమన్వయం చేసుకుంటూ పంచాయతీ, రెవెన్యూ శాఖలు ముందస్తు జాగ్రత్త చర్యలు పకడ్బందీగా తీసుకోవాలని కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం నుంచి స్క్రబ్ టైఫస్' జ్వరాల నివారణ, ముందస్తు జాగ్రత్త చర్యలు, హౌసింగ్ , ఉపాధి హామీ పథకం పనులు, గ్రామ వార్డు సచివాలయ సేవలు తదితర అంశాలపై ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, పీహెచ్సీ వైద్యులు. ఎంపీడీవోలు, తహశీల్దార్లు, మండలస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంలో చిగ్గర్ మైట్ (కీటకం) ప్రభావం కుట్టడం వల్ల స్క్రబ్ టైఫస్' జ్వరాల వస్తాయని, చెప్పారు. దట్టమైన చెట్లు, వ్యవసాయ భూముల పక్కనే నివసించే వారిపై దీని ప్రభావం ఎక్కువగా ఉంటుందని, చిన్న నల్ల మచ్చ (దద్దురు మాదిరిగా) శరీరంపై కనిపించి, జ్వరం వచ్చినట్ల యితే స్క్రబ్ టైపస్‌గా అనుమానించవచ్చునని తెలిపారు. జ్వరం వచ్చి మూడు రోజుల వరకు తగ్గ కుంటే జీజీహెచ్‌కు వచ్చి రక్త పరీక్షలు చేయించు కునేలా అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో గృహ నిర్మాణానికి సంబంధించి గతంలో లే అవుట్లలో ఆప్షన్ 3లో ఇళ్ళు నిర్మించిన కాంట్రాక్టర్ల పనులను పరిశీలించి డీవియేషన్లు ఉంటే వాటిని సరిచేయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్పందించని కాంట్రాక్టర్లపై చర్యలకు సిఫార్సు చేయాలన్నారు. జిల్లాలో పైలట్ ప్రాజెక్టు కింద 3డీ మోడల్ లో గృహాల నిర్మాణానికి లేఔట్లను గుర్తించాలన్నారు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా.విజయలక్ష్మి మాట్లాడుతూ స్క్రబ్ టైఫస్ జ్వరాల లక్షణాలు, చికిత్స, ఇతర పద్ధతులను వివరించారు. జడ్పీ సీఈవో వి.జ్యోతి బసు, సీపిఓ శేషశ్రీ, జిల్లా హౌసింగ్ పీడీ ప్రసాదు, డ్వామా పీడి శంకర్ పాల్గొన్నారు.

ఓపెన్ పికిల్ బాల్ విజేత ఢిల్లీ పబ్లిక్ స్కూల్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : రోటరీ క్లబ్ గుంటూరు ఆదర్శ్ ఆధ్వర్యంలో స్థానిక వివివి హెల్త్ హబ్‌లో జరిగిన గుంటూరు ఓపెన్ పికిల్ బాల్ పోటీల్లో ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌కి చెందిన టి.నేహా డబుల్ టైటిల్ సాధించింది. అండర్-14 మిక్స్‌డ్ సింగిల్స్, ఉమెన్ ఓపెన్ సింగిల్స్‌లో ప్రథమ స్థానాన్ని సాధించి డబుల్ టైటిల్ సాధించింది. ఓపెన్ డబల్స్‌లో విన్సెంట్, నాగరాజు(విన్నర్), పి. ఆనంద్ కుమార్, కె.అరుణ్ కుమార్ (రన్నర్)టైటిల్ని సాధించారు. అనంతరం జరిగిన బహుమతి ప్రధానో త్సవ కార్యక్రమానికి మాస్టర్స్ గేమ్స్ ఇండియా సీనియర్ ఉపాధ్యక్షులు, రిటైర్డ్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ టీవీ రావు ముఖ్యఅతిథిగా, రోటరీ క్లబ్ అసి స్టెంట్ గవర్నర్ భాస్కరరావు విచ్చేసి విజేతలకు బహుమతులను అందజేశారు. అపంతనం డాక్టర్ టీవీ రావు మాట్లాడుతూ గుంటూరులో పికిల్ బాల్ క్రీడ పట్ల యువత బాగా ఆకర్షిస్తుందని తెలిపారు. రోటరీ క్లబ్ గుంటూరు ఆదర్శ్ అధ్యక్షురాలు ఎం.అనురాధ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గుంటూరులో పికిల్ బాల్ పోటీలను తమ క్లబ్ ద్వారా నిర్వహిస్తామని తెలిపారు. డాక్టర్లు మహిళలు, యువత, పాల్గొని విజయవంతం చేశారని తెలిపారు. అనంతరం విజేతలకు మెడల్స్, సర్టిఫికెట్లు,ప్రైజ్ మనీ అందజేశారు. ప్రముఖ న్యాయవాది చిగురుపాటి రవీంద్రబాబు, రోటరీ క్లబ్ సెంటినర్ అధ్యక్షులు డాక్టర్ వీర రాఘవరావు, ప్రాజెక్టులో గుంటూరు ఆదర్శ్ కోశాధికారి జయశ్రీ, అశోక, జిల్లా పికిల్ బాల్ సంఘం సభ్యులు భరత్, మన్సూర్ వలి, డాక్టర్ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

అంతర్ జిల్లా దొంగల ముఠా అరెస్ట్

విశాలాంధ్ర-మంగళగిరి: అంతర్‌జిల్లా దొంగల ముఠాను అరెస్ట్ చేసినట్లు మంగళగిరి పోలీసు స్టేషన్ సర్కిల్ ఆఫీస్‌లో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో నార్త్ సబ్ డివిజన్ డీఎస్పీ మురలీకృష్ణ తెలిపారు. దొంగతనాల కేసులపై దర్యాప్తు జరిపిన పోలీసులు నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకున్నారని తెలిపారు. దొంగల ముఠాను అదుపులోకి తీసుకుని దొంగిలించిన ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు నార్త్ సబ్ డివిజన్ డిఎస్పి మురలీకృష్ణ తెలిపారు. నిందితుల వద్ద నుంచి 19 గ్రాముల బంగారం, 740 గ్రాముల వెండిను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన వెల్లడించారు. దొంగతనానికి గురైన ఆభరణాలను కొనుగోలు చేసిన, తాకట్టు పెట్టుకున్న వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ ముఠాపై మంగళగిరి రూరల్, దీకే దిన్నె, దువ్వాడ, గాజువాక, అనకాపల్లి పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు అయినట్లు వివరాలు వెల్లడించారు. అరెస్టయిన నిందితులు తోట శివకుమార్ (36), షేక్ ఇంతియాజ్ (26), తోట వరలక్ష్మి (31)గా పోలీసులు గుర్తించారు. వీరు విశాఖపట్నం, కడప జిల్లాలకు చెందినవారని పోలీసులు తెలిపారు. పిర్యాదుదారు భూక్య వీరాంజనేయులు నాయక్ (37), యర్రబాలెం గ్రామానికి చెందిన వ్యక్తి. ఆయన ఫిర్యాదు మేరకు మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. మంగళగిరి రూరల్ ఎస్సై చిరుమామిళ్ల వెంకటేశ్వర్లు నేతృత్వంలోని పోలీసులు ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి స్వాధీనం చేసిన ఆభరణాలను కోర్టుకు సమర్పించారు. అనంతరం నిందితులను రిమాండ్‌కు తరలించారు. ఈ దర్యాప్తులో మంగళగిరి రూరల్ సీఐ ఏ.వి. బ్రహ్మం, ఎస్సై వెంకటేశ్వర్లు, ఎస్సై బాలు నాయక్, ఏఎస్సై రత్నరాజు, పోలీసు కానిస్టేబుల్ సాగర్ పాల్గొన్నారు.

అనాథాశ్రమ పిల్లలకు అమృత హెల్త్ స్కీమ్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ప్రభుత్వ గుర్తింపు పొందిన అనాథాశ్రమాల్లో నివసిస్తున్న అనాథ పిల్లల సంక్షేమం దృష్టా డా.ఎన్టీఆర్ వైద్యసేవ / అమృత హెల్త్ స్కీమ్ ను అమలు చేస్తారని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. కలెక్టర్ కార్యాలయంలో సోమవారం అమృత హెల్త్ కార్డులను చిన్నారులకు కలెక్టర్ అందజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ గుర్తింపు పొందిన 39 మంది లబ్దిదారులకు ప్రత్యేక అమృత హెల్త్ కార్డులు ముద్రించి పంపిణీ చేయడం జరిగిందన్నారు. అనాథాశ్రమాల్లోని అనాథ పిల్లలకు ఉచితంగా అధునాతన వైద్యం అందించడం ఈ పథకం ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె విజయ లక్ష్మి, డా.ఎన్టీఆర్ వైద్యసేవ జిల్లా సమన్వయ అధికారి విజయ్ పాల్గొన్నారు.

కిమ్స్ శిఖరలో పసికందుకు అరుదైన శస్త్ర చికిత్స

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : తల్లి గర్భంలోనే పిల్లలకు బ్రెయిన్ ట్యూమర్ రావటం చాలా అరుదని, వారం రోజుల వ్యవధిలో బ్రెయిన్ ట్యూమర్ సోకిన ఇద్దరు పిల్లలకు గుంటూరు కిమ్స్ శిఖర హాస్పిటల్స్ అరుదైన శస్త్ర చికిత్స చేసి విజయం సాధించిందని కిమ్స్ శిఖర హాస్పిటల్స్ న్యూరో సర్జన్ డాక్టర్ చిట్టెం లక్ష్మణ్‌రావు పేర్కొన్నారు. డాక్టర్ చిట్టెం లక్ష్మణ్‌రావు తెలిపిన వివరాల మేరకు డెలివరీ అయిన బేబీ ఇబ్బందికర సమస్యలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఆ తల్లి మంగళగిరి రోడ్డు లోని కిమ్స్ శిఖర హాస్పటల్స్‌కి తీసుకొచ్చారు. దీంతో ఇక్కడి వైద్యులు పరీక్ష చేయగా కోడిగుడ్డు సైజులో బ్రెయిన్ ట్యూమర్ ఉందని గుర్తించారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ చిట్టెం లక్ష్మణ్‌రావును సంప్రదించారు. ఆయన ఆధ్వర్యంలో డాక్టర్ సాహితి చందర్లపాటి, డాక్టర్ పవన్ సత్యం, డాక్టర్ బాలకృష్ణారెడ్డి పల్నాటి, డాక్టర్ రూపేష్, డాక్టర్ ప్రత్యూష, అనస్థీషియా వైద్యులు పరీక్షలు చేశారు. అనంతరం డాక్టర్ చిట్టెం లక్ష్మణ్‌రావు, అనస్థీషియాలజిస్ట్ డాక్టర్ కళ్యాణ్ రామ్, అనుభవజ్ఞులైన వైద్య బృందం 10 రోజుల పసికందుకు అడ్వాన్స్‌డ్ టెక్నిక్, అత్యాధునిక వైద్య పరికరాలతో బేబీకి ఉన్న బ్రెయిన్ ట్యూమర్‌ను తొలగించారు. సుమారు 3 గంటల పాటు శ్రమించి ఈ సర్జరీని విజయవంతం చేసినట్లు డాక్టర్ లక్ష్మణ్‌రావు పేర్కొన్నారు. వారం రోజుల వ్యవధిలో ఇద్దరు పిల్లలకు విజయవంతంగా బ్రెయిన్ ట్యూమర్‌ను తొలగించామని, ఇప్పుడు ఆ ఇద్దరు పిల్లలు ఆరోగ్యంగా ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. కోటి మందిలో ఒకరికి మాత్రమే ఇటువంటి అరుదైన ట్యూమర్స్ వస్తుంటాయన్నారు. ఇటువంటి అరుదైన సర్జరీలను చేయటానికి గుంటూరులోని కిమ్స్ శిఖర హాస్పిటల్స్ ఎప్పుడూ ముందు వరుసలో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ శిఖర హాస్పిటల్స్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సుధాకర్ జాదవ్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ వినోద్, యూనిట్ హెడ్ డాక్టర్ ఎన్వి హరికుమార్, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీ ఓబీసీ మోర్చా కోస్తా ఆంధ్ర జోనల్ ఇన్-ఛార్జ్‌గా తుల్లిమిల్లి రామకృష్ణ యాదవ్

విశాలాంధ్ర-మంగళగిరి : భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా కోస్తా ఆంధ్ర జోనల్ ఇన్‌చార్జ్‌గా తుల్లిమిల్లి రామకృష్ణ యాదవ్‌ను బీజేపీ రాష్ట్ర నాయకత్వం నియమించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్, సంఘటన మంత్రి మధుకర్, రాష్ట్ర ఓబీసీ మోర్చా అధ్యక్షుడు రొంగల గోపి శ్రీనివాస్, గుంటూరు జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా నమస్కారాలు తెలియజేస్తున్నట్లు రామకృష్ణ యాదవ్ పేర్కొన్నారు. పార్టీ బలోపేతం, ఓబీసీ వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేయనున్నట్లు తెలిపారు.

హాస్యబ్రహ్మ.. బ్రహ్మానందంకు
బొల్లిముంత జీవిత సాఫల్య పురస్కారం

విశాలాంధ్ర-తెనాలి : ప్రముఖ అభ్యుదయ సినీ రచయిత బొల్లిముంత శివరామకృష్ణ జీవిత సాఫల్య పురస్కారాన్ని బొల్లిముంత జయంతి సందర్భంగా ప్రముఖ సినీ హాస్య నటుడు హాస్యబ్రహ్మ బ్రహ్మానందంకు బొల్లిముంత శివరామకృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందజేశారు. తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో నిర్వహిస్తున్న తెలుగు సాహితీ సాంస్కృతిక మహోత్సవాల సభలో కార్యక్రమం జరిగింది. ఈ సభకు ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి చందు సుబ్బారావు స్వాగతోపన్యాసం చేశారు. ప్రముఖ శాస్త్రవేత్త, సంస్థ గౌరవాధ్యక్షుడు చందు సాంబశివరావు అధ్యక్షత వహించారు. పురస్కారం సందర్భంగా కన్నెగంటి బ్రహ్మానందంకు లక్ష రూపాయలు పారితోషికాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బ్రహ్మానందం తనకు జరిగిన సన్మాన మహోత్సవానికి కృతజ్ఞత తెలియజేస్తూ బొల్లిముంత పురస్కారం అందుకోవడం మహానందమని, ఆయన తన రచయితల ద్వారా సామాజిక మార్పులకు కృషి చేసిన మహోన్నతులన్నారు. తెనాలితో తనకు సుదీర్ఘకాలం అనుబంధం ఉందన్నారు. అభ్యుదయ రచయితగా పేరుగాంచిన బొల్లిముంత సమాజంలో మార్పుకోసం అహర్నిశలు తపన పడిన మహోన్నత కవి అన్నారు. కమ్యూనిస్టు పార్టీలో అన్ని పదవులు చేసి ఉద్యమా లకు ఊపిరి పోశారన్నారు. ఆయన రచనలలో సాయుధ పోరాటాలు, సామాజిక పరిస్థితులు, రైతు కూలీల కష్టాలు స్పష్టంగా కనిపిస్తాయని చెప్పారు. అనేక రాజకీయ నాట కాలు, కథలు, పాటలు, హరికథలు, బుర్రకథలు రాసి అభ్యుదయ భావజాలాన్ని నలుమూలలా విస్తరింపజేశారని చెప్పారు. మహాకవులు గురజాడ, పోతన తదితర కవులను ఆదర్శంగా తీసుకుని తన రచనలతో సమాజంలో మార్పు తేవాలని ఆకాంక్షించిన వారిలో బొల్లిముంత చిరస్థాయిగా నిలచిపోతారని చెప్పారు. బొల్లిముంత ఆశయాలను ప్రతి ఒక్కరూ అనుసరించాలని చెప్పారు. సింగరాయకొండ ఎం.ఇ.ఓ., బొల్లిముంత శివరామకృష్ణ మనుమడు బొల్లి ముంత అజయ్ ఆయన జీవిత విశేషాలను వివరించారు.

అంతర్జాతీయ రంగస్థల దిగ్గజం గుమ్మడి గోపాలకృష్ణ మాట్లాడుతూ, బ్రహ్మా నందం తెలుగు నాటక రంగంలో చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. హాస్యబ్రహ్మగా అనేక సినిమాలలో హాస్యాన్ని అందిం చి ఆ బిరుదు పొందారని చెప్పారు. ఈ సందర్భంగా గుమ్మడి గోపాలకృష్ణకు విశిష్ఠ రంగస్థల కళాపురస్కారంగా 25 వేల రూపాయల నగదును అందజేశారు. ప్రజాసాహితీ పత్రిక సంపాదకులు కొత్తపల్లి రవిబాబుకు 25 వేల నగదు పుర స్కారం అందించి, సన్మానం చేశారు. తెనాలి తాహశీల్దారు కె.వి.గోపాల కృష్ణ, సామాజిక కార్యకర్త చెరుకూరి రమేష్ బాబు, శిల్పులు కాటూరి వెంటేశ్వరరావు, రవిచంద్ర, శ్రీహర్ష, నృత్య గురువులు నిర్మలా రమేష్, రంగనాయికి, బాలా త్రిపురసుందరి, వసంత దుర్గ, రామచంద్రమూర్తిలను బ్రహ్మానందం, చందు సాంబశివరావు, చందు సుబ్బారావులు ఘనసన్మానం చేశారు. కార్యక్రమంలో బొల్లిముంత కృష్ణ, తన్నీరు శివశంకర్, బెల్లంకొండ వెంకట్, బొల్లిముంత విజయ్, బొల్లిముంత గోపీకృష్ణ పాల్గొన్నారు. హాస్యనటులు బ్రహ్మానందం సమక్షంలో ఆయన కోరిక ప్రకారం 500 మంది నృత్య కళాకారిణీలు మహానాట్య ప్రదర్శన నిర్వహించారు. వారందరికి బ్రహ్మానందం మెమొంటోలను, సర్టిఫికెట్లను అందజేశారు.

ఎనిమిది గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర-ఫిరంగిపురం : మండలం లోని ఎనిమిది గ్రామాలకు మంగళవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు మండల విద్యుత్ శాఖ అధికారి దుర్గాప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నుదురుపాడు, కండ్రిక, బేతపూడి, గుండా లపాడు, ఎర్రగుంట్లపాడు, పొనుగుపాడు, మునగపాడు, మేరికపూడి గ్రామాల్లో విద్యుత్ మరమ్మత్తుల కారణంగా కరెంటు సరఫరా నిలిపివేస్తారని ఏఈ తెలియజేశారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు మరమ్మతు పనులు జరుగుతాయని, ఆయా గ్రామాల ప్రజలు విద్యుత్ శాఖ అధికారులకు, సిబ్బందికి సహకరించాలని విద్యుత్ శాఖ అధికారి ఈ సందర్భంగా కోరారు.

మృతుల కుటుంబాలకు జీవీ పరామర్శ

విశాలాంధ్ర-వినుకొండ : ఇటీవల చిలకలూరిపేట వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మరణించిన బి.టెక్ విద్యార్థులు యశ్వంత్ సాయి, వాసు కుటుంబ సభ్యులను సోమవారం ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు పరామర్శించారు. నూజెండ్ల మండలం, ములకలూరు గ్రామం ఇళ్ల వద్దకు జీవీ వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ దురదృష్టకర సంఘటన పట్ల తన విచారం వ్యక్తం చేశారు. జనసేన నాయకులు నాగశ్రీను రాయల్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

రెడ్ క్రాస్ కార్యవర్గ ప్రమాణస్వీకారం

విశాలాంధ్ర- సత్తెనపల్లి: మాడా కళ్యాణ మండపం నందు ఏర్పాటుచేసిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యూనియన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. నూతన కార్యవర్గం చేత అయన ప్రమాణం చేయించారు.ఈ సందర్భంగా నూతన ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. రెడ్ క్రాస్ వారు ఏర్పాటుచేసిన పేదలకు ఉచిత దుప్పట్లు పంపిణీ చేశారు కార్యక్రమం లో రెడ్ క్రాస్ భాద్యులు పుట్టి సాంబశివరావు, రావేల చంద్రశేఖర్, ఎం ఏ ఎం కళాశాలల చైర్మన్ మేదరమెట్ల శేషగిరిరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు దరువూరి నాగేశ్వరరావు వివిధ హెూదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ వార్డు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నూతన విత్తన చట్టం బిల్లును వెనక్కు తీసుకోవాలి

ఉలవలపూడి రాము డిమాండ్

విశాలాంధ్ర-వినుకొండ : కేంద్ర ప్రభుత్వం నవంబర్ 11న ప్రవేశ పెట్టిన నూతన విత్తనం చట్టం బిల్లును వ్యతిరేకిస్తూ సోమవారం వ్యవసాయ మార్కెట్ కేంద్రం వద్ద బిల్లు జిరాక్స్ కాపీలను తగలబెట్టారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవలపూడి రాము మాట్లాడుతూ మోదీ సర్కారు కార్పొరేట్ శక్తులకు వ్యవసాయాన్ని కట్టబెట్టడానికి ఈ నూతన విత్తన బిల్లును ప్రవేశపెట్టిందని, రైతుల నుంచి వ్యవసా యాన్ని లాక్కొని వారికి కట్టబెట్టాలని చూస్తుందని ఆరోపించారు. ఇందులో భాగంగానే వ్యవసాయం మూడున్నర చట్టాల్ని 2020లో తీసుకొచ్చిందని, దానిపై ప్రపంచ వ్యాప్తంగా అనూహమైన స్పందన రావడంతో రైతుల పట్టుదల చూసి ఈ ఉద్యమం ఏ స్థాయికి పోతుందో అని భయపడి మోదీ నల్ల చట్టాల్ని వెనక్కి తీసుకున్నారని గుర్తు చేశారు. కాని మోదీ మనసులో ఉన్న వ్యవసాయాన్ని కార్పోరేట్ శక్తులకి కట్టపెట్టాలనే ఆలోచన మారలేదని, ఇకనైనా మార్చుకోకపోతే రైతు ఉద్యమానికి నరేంద్ర మోడీ సర్కారు కొట్టుకుపోతుందని ఈ సందర్భంగా రాము కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం శివయ్య స్తూపం సెంటర్‌లో బిల్లు కాపీలను తగలబెట్టారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు కాకర్ల కొండలు, ముట్లూరు బాలస్వామి, శివారెడ్డి, పెద్దారావు, వెంకటేశ్వర్లు, నాగేశ్వరావు, ఏడుకొండలు, సుబ్బారావు, పిన్నబోయిన వెంకటే శ్వర్లు, కొప్పరపు మల్లికార్జునరావు, శివ, కరిముల్లా, సైదావలి, సుబ్బారావు, రైతు నాయకులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ఉద్యోగుల ధర్నా

విశాలాంధ్ర - వినుకొండ : సహకార పరపతి సంఘాల ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార పరపతి సంఘాల ఉద్యోగుల ఐక్యవేదిక (జేఏసీ) పిలుపు మేరకు స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న జిడిసిసి బ్యాంక్ ఆవరణలో ధర్నా కార్యక్రమం సోమవారం నిర్వహించారు. జేఏసీ పిలుపు మేరకు నిర్వహించిన ఆందోళన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ 2019, 2024 సంబంధించి వేతన సవరణ చేయాలని, జీవో నెంబర్ 36ను పూర్తి స్థాయిలో అమలు చేయాలని, ఎటువంటి నిబంధ నలు లేకుండా జీతభత్యాలు ఇవ్వాలని, 2019 తరువాత చేరిన ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కారుమంచి పిఎసిఎస్ సీఈవో, ప్రాథమిక సంఘాల ఉద్యోగుల యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వై.వి.నారాయణ, పల్నాడు జిల్లా యూనియన్ ఉద్యోగుల ప్రధాన కార్యదర్శి పోకా కోటేశ్వరరావు, ఉమ్మడి గుంటూరు జిల్లా యూనియన్ ఉపాధ్యక్షులు జాలాది నాగ ప్రసాద్, వినుకొండ బ్రాంచ్ పరిధిలోని ఇతర సీఈవోలు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ ధర్నాకి మద్దతుగా మాజీ విశ్రాంత ఉద్యోగి మాజీ రాష్ట్ర ప్రాథమిక సంఘాల యూనియన్ కార్యదర్శి ప్రేమనాథ్ ప్రకాష్ పాల్గొన్నారు.

రైల్వే పనుల పురోగతిపై చర్చ

విశాలాంధ్ర - పిడుగురాళ్ల : నరసరావుపేట పార్లమెంటు పరిధిలో రైల్వే శాఖ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై శాఖ అధికారులతో దక్షిణ మధ్య రైల్వే బోర్డు సభ్యురాలు కొంకా రాధ చర్చించారు. ఈ సందర్భంగా డిఆర్ఎం సుదేశ్నా సేన్, ఏ.డి.ఆర్.ఎం రమేష్, డీసీఎం వినయ్ కాంత్ తో కలిసి గురజాల, పిడుగురాళ్ల, శావల్యా పురం, వినుకొండ రైల్వే స్టేషన్లలో ప్రయాణికులకు అవసరమైన సౌకర్యాలు, స్టేషన్ల అభివృద్ధి, పెండింగ్‌లో ఉన్న ఇతర మౌలిక వసతుల కల్పనపై వివరంగా చర్చించారు. ఆయా స్టేషన్లలో ప్రయాణికులు వేసి వుండేలా వెయిటింగ్ హాళ్లు, మరుగుదొడ్లు, ప్లాట్‌ఫార్మ్ విస్తరణ, తాగునీటి సదుపాయాలు, షెల్టర్లు మరియు ఇతర అత్యవసర సౌకర్యాలపై అందించిన వినతులపై రైల్వే అధికారులు సానుకూలంగా స్పందించి, త్వరితగతిన పరిష్కార చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు కొంకా రాధ తెలిపారు. పార్లమెంట్ పరిధిలో రైల్వే సేవల అభివృద్ధి, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు అధికారులతో జరిపిన ఈ సమావేశం కీలక ముందడుగని రైల్వే బోర్డు సభ్యురాలు రాధ పేర్కొన్నారు.

పెదకంచెర్ల చెరువు ఆక్రమణపై గ్రామస్తుల వినతి

విశాలాంధ్ర-వినుకొండ: నియోజకవర్గం పరిధిలోని పెదకంచెర్ల గ్రామ చెరువు మీద జరుగుతున్న ఆక్ర మణలను తొలగించి, గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు కలిసి సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు. గ్రామస్తుల ఆందోళనలను సమగ్రంగా విన్న కలెక్టర్, ప్రస్తుతం జరుగుతున్న గ్రామ సర్వేలో భాగంగా చెరువు ఆక్రమణలను వెంటనే పరిశీలించి, అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రజలంతా ఏకమై ముందుకు రావడాన్ని అభినందించారు. గ్రామ ప్రజల వివరాల ప్రకారం వినుకొండ నియోజకవర్గానికి చెందిన ఓ ప్రజా ప్రతినిధి గత కొన్ని సంవత్సరాలుగా చెరువు భూభాగాన్ని ఆక్రమించి, గ్రామానికి చెందాల్సిన ప్రయోజనాలను వ్యక్తిగత ప్రయోజనాల కోసం వినియోగిస్తున్నారని ఆరోపించారు. ఈ చర్యల వల్ల గ్రామ అభివృద్ధి ఆగిపోయి, ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. గ్రామానికి అవసరమైన నీటి సౌకర్యాలు మరియు అభివృద్ధి పునరుద్ధరించా లంటే చెరువుపై ఉన్న ఆక్రమణలను పూర్తిగా తొలగించాలని కోరిన గ్రామ పెద్దలు, ప్రజల తరఫున కలెక్టర్‌ని వేడుకున్నారు. గ్రామ అభివృద్ధిని కాపాడేందుకు జిల్లా పరిపాలన నుంచి త్వరితగతిన చర్యలు వస్తాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

రోటరీ సంస్థలో యువత భాగస్వామ్యం కావాలి

విశాలాంధ్ర-వినుకొండ: సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న అంతర్జాతీయ రోటరీ సంస్థలో యువత భాగ స్వామ్యం పెంచేందుకు కృషి చేయాలని రోటరీ క్లబ్ 3150 జిల్లా గవర్నర్ డాక్టర్ ఎస్.వి రాంప్రసాద్ అన్నారు. అధికారిక పర్యటనలో భాగంగా కారంపూడి రోడ్డులోని ఓ ఫంక్షన్ హాల్లో రోటరీక్లబ్ వినుకొండ అధ్యక్షుడు యేరువ వెంకటనారాయణ అధ్యక్షతన నిర్వహించిన సభలో డా .రాంప్రసాద్ మాట్లాడారు. ఈ సందర్భంగా క్లబ్ కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. సేవా కార్యక్రమాల్లో భాగంగా తొలుత ఎస్ఎస్పి కాలనీలోని జడ్పీ బాలికోన్నత పాఠశాలలో దాత గంగినేని రామయ్య రోటరీక్లబ్ సంయుక్తంగా సుమారు రూ.3లక్షలతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ప్రారంభించారు.
నూజండ్ల మండలం తెల్లబాడు పాఠశాలకు ఫ్యాన్ లు పంపిణీ చేశారు. నూతన సంవత్సరం 2026 డైరీ, క్యాలెండర్ ఆవిష్క రించారు. అసిస్టెంట్ గవర్నర్ జె. మురళి, ఏపీ రీజియన్ గవర్నర్ ఎయిడీ పి. రమేష్, వినుకొండ క్లబ్ కార్య దర్శి ఎస్కే బాజీ, ఆర్థిక కార్య దర్శి పొత్తూరి నవీన్ సుధాకర్ , వివిధ విభాగాల జోనల్ చైర్మన్ లు ఆలా శ్రీనివాసరావు , చిరుమామిళ్ళ కోటేశ్వరరావు , ముత్తినేని గిరిబాబు క్లబ్ బోర్డు ఆఫ్ డైరెక్టర్లు పాల్గొన్నారు. అతిథులకు స్వాగతం పలుకుతూ చిన్నారి టి. వైష్ణవి సంప్రదాయ నృత్యప్రదర్శన అలరించింది. పుట్టిన రోజు జరుపుకుంటున్న తిరుపతి రాయుడు అనే క్లబ్ సభ్యునిచే గవర్నర్ కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు.

త్వరితగతిన సమస్యలు పరిష్కరించాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర- పెదకూరపాడు : మండల పరిధిలోని లగడపాడులో గ్రామంలో సోమవారం ప్రజల వద్దకు 100 రోజులు - 100 గ్రామాలు కార్యక్రమంలో పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పాల్గొన్నారు. ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకున్న ఆయన త్వరితగతిన సమస్యలు పరిష్కారం అయ్యేలా పని చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారం, గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా 100 రోజులు 100 గ్రామాల పర్యటన కొనసాగుతుందని వెల్లడించారు. తహశీల్దార్ ధనలక్ష్మి, ఎండిఓ సాయి లీల , మండల పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య. అత్తిమల రమేష్. తాళ్లూరు సొసైటీ అధ్యక్షులు ఏటుకూరి రత్నబాబు. బాబురావు. గల్లా శివప్రసాదు. షేక్ ముంతాజ్. మద్దిరాల గంగాధరు. మోదుగుల చంద్రశేఖర్. బెల్లంకొండ రాంగోపాల్రావు. సొసైటీ మాజీ అధ్యక్షులు ఒట్టికూటి శివరామకృష్ణయ్య. మల్లేశ్వరరావు కూటమినేతలు పాల్గొన్నారు.

పార్వతి మృతికి సీపీఐ శ్రేణుల సంతాపం

విశాలాంధ్ర-పెదకూరపాడు: గత 20 యేళ్లుగా సీపీఐలో పనిచేస్తున్న పున్న కోటేశ్వరరావు సతీమణి పున్న పార్వతి (63) అనారోగ్యంతో మండల కేంద్ర మైన అచ్చంపేటలో సోమవారం మృతి చెందారు. ఈ సందర్భంగా మండల సీపీఐ కార్యదర్శి ఎస్కే మస్తాన్ బుజ్జి, అచ్చంపేట గ్రామ శాఖ కార్యదర్శి సంపంగి ఏడుకొండలు, మాదిపాడు గ్రామ సీపీఐ శాఖ కార్యదర్శి ఎస్కే సుభాని, సీపీఐ నాయకులు ఎస్.కె మీరస బుడే తదితరులు కోటేశ్వరావు ఇంటికి వెళ్లి పార్వతి మృతదేహాన్ని సంద ర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు సాను భూతిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా సీపీఐ కార్యవర్గ సభ్యులు బైరాపట్నం రామకృష్ణ, పెద్దకూరపాడు నియోజవర్గ సీపీఐ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు, సీపీఎం నాయకులు వెంకటేశ్వరరావు, రవి. వైసిపి, టిడిపి, ప్రజా సంఘ నాయకులు ఉన్నారు.

ఆర్వో ప్లాంట్ యజమానులు నిబంధనలు పాటించాలి

విశాలాంధ్ర-వినుకొండ: స్థానిక పురపాలక సంఘ కౌన్సిల్ హాలులో సోమవారం మున్సిపల్ కమిషనర్ ఎం.సుభాష్ చంద్రబోస్ మినరల్ వాటర్ ప్లాంట్స్ నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. పురపాలక సంఘం నుంచి. జిల్లా కార్యా లయాల నుంచి అనుమతులు తీసుకొని మాత్రమే ప్లాంట్స్ నిర్వహించాలని ఆదేశించారు. ఆర్వో ప్లాంట్ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, వాటర్ క్యాన్సును తరచు శుభ్రం చేయాలని, ఫిల్టర్ బ్యాక్ వాష్‌ను ప్రతి మూడు నెలలకు ఒకసారి మార్చాల్సిందిగా కోరారు. టీడీస్‌ను ప్రతి రోజు రిజిస్టర్ నందు నమోదు చేసుకోవాలన్నారు, రా వాటర్ టీడీస్ ప్రతి రోజూ చెక్ చేసి నమోదు చేయాలన్నారు. మినరల్ వాటర్ టేస్ట్ కోసం కలుపుతున్న రసాయన లిక్విడ్ వల్ల జీర్ణకోశ సంబంధిత సమస్యలు వస్తున్నందున కలపకుండా చూడాలన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి లాబ్ టెస్ట్ రిపోర్ట్స్‌ను తప్పనిసరిగా మున్సిపల్ కార్యాలయంకు అందజేయాలన్నారు. అన్ని నియమాలను వారి ప్లాంట్ వద్ద బోర్డు నందు ప్రదర్శించాలన్నారు. ప్రజ లందరూ అనుమతులు ఉన్న వారివద్ద నుండి మాత్రమే మినరల్ వాటర్ కొనుగోలు చేయాలని సూచించారు. మున్సిపల్ సిబ్బంది తరచు వాటర్ ప్లాంట్స్ తనిఖీ చేసి నిబంధనలు పాటించాలని, ప్లాంట్స్‌ను మూసి వేస్తామని హెచ్చరించారు. శానిటరీ ఇన్స్పెక్టర్ షేక్ ఇస్మాయిల్, అసిస్టెంట్ ఇంజనీర్ ఆదినారాయణ, సానిటరీ సెక్రటరీలు, మేస్త్రులు, ప్లాంట్ నిర్వాహకులు పాల్గొన్నారు.

జిల్లా ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్‌గా అనంతరామయ్య

విశాలాంధ్ర-దుర్గి: పల్నాడు జిల్లా రాష్ట్రోపాధ్యాయ సంఘం కార్యవర్గ సమావేశంలో ఆదివారం జరిగిన నూతన కార్యవర్గ ఎన్నికలలో దుర్గి మండలం నుంచి ఎస్టీయు రాష్ట్ర కౌన్సిలర్ సభ్యునిగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న మండల సీనియర్ ఎస్టియు నాయకులు జిసిహెచ్ అనంతరా మయ్య ఏకగ్రీవంగా నియమితులయ్యారు. ఎన్నిక పట్ల దుర్గి మండలం ఎస్‌టియు అధ్యక్ష కార్యదర్శులు వి.మంగళ నాయక్, యర్రం ఏడు కొండలు ,గౌరవ అధ్యక్షులు షేక్ నబీ సాహెబ్, ఆర్థిక కార్యదర్శి అంకిపల్లి బంగారయ్య పలువురు ఉపాధ్యాయులు ఒక ప్రకటనలో అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన రాష్ట్ర కౌన్సిలర్ డిసెంబర్ 6 నుంచి ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు అమలవుతున్న 100 రోజుల ప్రణాళికలో ఆదివారాలు సెలవు రోజులలో కూడా బలవంతంగా ఉపాధ్యాయులను తరగతులు నిర్వహించాలని కోరడం దురదృష్టం దీనిపై విద్యాశాఖ దృష్టి సారించి విద్యార్థులకు ఉపాధ్యాయులకు ఆదివారాలలో తరగతులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నూతన సంవత్సరానికైనా ప్రభుత్వం 30 శాతం ఐఆర్ ను (ఇంటీరియర్ రిలీఫ్) ప్రకటించాలని ఎస్టియు దుర్గి మండల శాఖ కోరింది.

వృద్ధాశ్రమం ఏర్పాటు అభినందనీయం: రంగారావు

విశాలాంధ్ర-చిలకలూరిపేట: వృద్ధులకు అవసరమైన సకల సౌకర్యాలతో వృద్ధాశ్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని ప్రముఖ సీనియర్ వైద్యులు డాక్టర్ రంగారావు అన్నారు. పట్టణంలోని నేషనల్ హైవే నుండి పసుమర్తి బైపాస్, గొర్రెల సంత సమీ పంలో ఉన్న మద్దుకూరి గార్డెన్స్‌లో కుంద రాంబాబు ఏర్పాటు చేసిన వృద్ధాశ్రమాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రాంబాబు, డాక్టర్ గట్టు రంగారావు, గట్టు సరోజిని దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో డాక్టర్ రంగారావు మాట్లాడుతూ నిర్వాహకులు కుంద రాంబాబు ఎంతో క్రమ శిక్షణ కలిగి ఉండేవారని, ఇటు వంటి ఆశ్రమాలు మనం గతంలో పెద్దపెద్ద పట్టణాల్లోనే చూసేవారమని తెలిపారు. ఇక్కడ చదువుకుని ఉన్నత ఉద్యోగాలు చేస్తూ మన దేశం నుండి వెళ్లి వేరే ప్రాంతాలలో, వేరే దేశాలలో ఉంటూ తల్లిదండ్రులను చూసుకునే వారు లేక ఇబ్బంది పడుతున్నారని వెల్లడించారు. చిలకలూరిపేటలోనే అటువంటి వారికి సకల వసతులతో, సేవా ధృక్పదంతో, అతి తక్కువ ఖర్చుతో వృద్ధుల కోసం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ ఆశ్రమం దినదినాభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు. ఈ ఆశ్రమం నెలకొల్ప టం నా కల అని, వృద్ధులకు సేవ చేయ టం అదృష్టంగా భావిస్తానని తెలిపారు.

అభివృద్ధి మాటున సమస్యల వెల్లువ

నడికూడి రైల్వే జంక్షన్‌లో ప్రయాణికుల ఇక్కట్లు

విశాలాంధ్ర - దాచేపల్లి : గుంటూరు రైల్వే డివిజన్ పరిధిలోని నడికూడి రైల్వే పల్నాడు జిల్లాలో ఏకైక జంక్షన్‌గా అవతరిం చింది. జంక్షన్ అయిన ఈ స్టేషన్లో ప్రతి ఏటా అభివృద్ధి పనులు జరుగుతూనే ఉంటాయి. దీనిలో భాగంగానే తాజాగా ఈ ఏడాది కూడా కోట్లాది రూపాయలు వెచ్చించి అభివృద్ధి చేశారు. ఇంకా వాటి పనులు చేస్తూనే ఉన్నారు. నడికూడి రైల్వేలో అభి వృద్ధి అనేది ఒక నిరంతర ప్రక్రియగా మారింది. ఇన్ని చేసే అధికార యంత్రాంగానికి ఇక్కడి సమస్యలు మాత్రం పట్టడం లేదు. వాటి పరిష్కారానికి చొరవ చూపడంలేదు. ప్రయాణీకుల కోసం నిర్మించిన రెండు లిఫ్టులు మొన్న, మొన్నటి వరకు పనిచేయక పోవడంతో వృద్ధులు, వికలాంగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. క్రాసింగ్ లేనప్పుడు కూడా వచ్చి పోయే రైళ్ళను రెండో లైన్‌కు తీస్తున్నారు. దాన్నుంచి కూడా ప్రయాణీకులు అష్ట కష్టాలు పడి రెండో ప్లాట్ ఫాం వైపునకు వెళ్తున్నారు. తాగునీటి సరఫరా సక్రమంగా లేకపోవడంతో పాటు వాటి కొళాయిలకు ప్లాస్టిక్ లేదా స్టీల్ ట్యాబ్‌లు ఉండవు, ఒకవేళ ఉన్నా కూడా అవి పని చేయవు. బాత్ రూములను శుభ్రం చేయించడం వదిలేశారు. పేరుకు మాత్రమే జంక్షన్ అయినప్పటికీ వందేమాతరం, ఫలక్ నూమా, ఇంటర్ సిటీ రాజధాని తదితర ఎక్స్ ప్రెస్ రైళ్ళు ఆగడం లేదు. ఆగే రైళ్ళకు కూడా నిమిషం లోపే హాల్టింగ్ ఇస్తున్నారు. ఈ హాల్టింగ్ సమయం సరిపోకపోవడంతో ప్రయాణీకులు సతమత మవుతున్నారు. పులిపాడు, గోగులపాడు, పెదగార్లపాడు వెళ్లే మార్గాల్లో అండర్ బ్రిడ్జిలు లోపభూయిష్టంగా నిర్మించడంతో సీతాకాలంలో కూడా వాటిలో నీళ్ళు నిలబడుతున్నాయి. జనరల్ వెయిటింగ్ హాల్లో బాత్ రూం, మరుగు దొడ్లకు వెళ్ళాలనుకునే ప్రయాణీకులకు వాటి తలుపులకు వేసిన తాళాలే దర్శనమిస్తున్నాయి. దివ్యాంగులను ఎవరూ పట్టించుకోవడం లేదు. జంక్షన్ ప్రాంగణంలో పెట్టే ద్విచక్ర వాహనాలు తరచూ చోరీకి గురవుతున్నాయి. రైళ్ళలో కూడా చోరీలు జరిగిన సంఘటనలు అనేకం ఉన్నాయి. వీటి దృష్ట్యా పోలీసు సిబ్బందిని పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నిత్యం వేయి మందికి పైగా రాకపోకలు సాగించే ఈ జంక్షన్ నుంచి రూ 1.5 లక్షల మేరకు రైల్వేకు ఆదాయం కూరుతోంది. ఈ నేపథ్యంలో అభివృద్ధితో పాటు సమస్యల పరిష్కారానికి కూడా తగిన చొరవ చూపి వాటిని పరిష్కరించాలని ప్రయాణీకులు సంబంధిత ఉన్నతాధికారులను కోరుతున్నారు.

రియల్ ఎస్టేట్ రంగంలో పారదర్శకతకు 'రెరా' కృషి: చైర్మన్

విశాలాంధ్ర-తుళ్లూరు : రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగంలో పారదర్శకత, బాధ్యత, వినియోగదార్ల రక్షణ కోసం ఆంధ్రప్రదేశ్ స్థిరాస్తి నియంత్రణ ప్రాధికార సంస్థ (రెరా) నిబద్ధతతో పని చేస్తుందని ఆ సంస్థ ఛైర్ పర్సన్ ఎ.శివారెడ్డి చెప్పారు. సోమవారం రాజధాని అమరావతి పరిధిలోని రాయపూడి సిఆర్‌డిఎ కార్యాలయం ఎదుట నాలుగవ బ్లాకులో ఎపి రెరా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో శివారెడ్డి మాట్లాడారు. ప్రతి రియల్ ఎస్టేట్ ఏజెంట్, రియల్ ఎస్టేట్ ప్రాజెక్టుల్లో స్థలాలు, అపార్ట్మెంట్లు, భవనాల అమ్మకం,కొనుగోలు, మార్కెటింగ్ వ్యాపారంలో పాల్గొనడానికి ముందు తప్పనిసరిగా ఏపీ రెరా అధికారిక వెబ్ సైట్ డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.రెరా.ఏపీ.జీఓవి.ఇన్ ద్వారా ఆన్లైన్లో నమోదు చేసుకోవాలన్నారు. ప్రాజెక్టుల నమోదు కోసం సూచించిన పత్రాల వివరాలను అందించిన వెంటనే నిర్దేశిత కాల పరిమితిలో అనుమతి మంజూరు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్థిరాస్తి వ్యాపారుల ప్రయోజనాల కోసం బిల్డింగ్ రూల్స్ లోను, లేఅవుట్ల ఏర్పాట్ల లోను అనేక నిబంధనలను సరళతరం చేస్తూ సమూల మార్పులు తీసుకువచ్చిందన్నారు. సమావేశంలో రెరా సభ్యులు ఎ.జగన్నాథరావు, ఎం.వెంకటరత్నం, డి.శ్రీనివాసరావు, యు.ఎస్.ఎల్.ఎన్ కామేశ్వరరావు, జె కులదీప్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

మట్టీ ఆరోగ్యంపై అవగాహన

విశాలాంధ్ర-దుర్గి: గ్రామంలోని ఎపి మోడల్ స్కూల్‌లో సోమవారం మట్టి ఆరోగ్యం, భూసారా పరీక్ష ప్రాముఖ్యత, సేంద్రియ వ్యవ సాయం పై ఉపాధ్యాయులు, విద్యార్థులకు అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్ర మాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ భూసార పరీక్ష పల్నాడు జిల్లా సమన్వయంతో నిర్వహించారు. 7,8,9 తరగతుల విద్యార్థులు పాల్గొన్నారు. ప్రధానంగా మట్టీ ఆరోగ్యం ప్రాముఖ్యత, సేంద్రీయ పదార్థాల వినియోగం, జీవ ప్రవంతుల సంరక్షణ, మట్టీ జీవితత్వం పెంపొందించే పద్ధతుల గురించి వివరించారు. సేంద్రీయ వ్యవసాయం ప్రాముఖ్యత: రసాయన వినియోగం లేకుండా పంటల సాగు చేయడం ద్వారా మానవ ఆరోగ్యం, పర్యావరణం రక్షించబడుతుంది. మట్టీ జీవాలు (సూక్ష్మజీవులు) పెరిగి మట్టీ లోపలి పోషకాలు మెరుగుపడతాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ పి.బాలస్వామి, సోషల్ టీచర్ ఎన్వి శివయ్య, సైన్స్ టీచర్ మల్లెల నర్సయ్య, డిపిటిటిసి సైంటిస్ట్, పి.యాకోబు, ఏఓ ఎస్ టిఎల్ ఎం.అరుణ, ఏఓ డీఆర్ సి, మండల వ్యవసాయాధికారి అమీర్ రెడ్డి, దుర్గి వీఏఏ సిహెచ్ రాఘవ పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములు పేదలకు పంచాలి

విశాలాంధ్ర-బొల్లాపల్లి : స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో గిరిజన ప్రజా సంఘాలు. బొల్లాపల్లి మండలం గండిగనుమల గ్రామంలో సర్వేనెంబర్ 430 లో ప్రభుత్వ బంజర భూమి 170 ఎకరాలు ఉండగా, గత కొంతకాలం నుండి ఏపీ గిరిజన సంఘం, గిరిజన సంఘాల ఐక్యవేదిక, పిడిఎం తదితర ప్రజాసంఘాలు కలెక్టర్‌కు పలుమార్లు అర్జీలు ఇచ్చారు. నేటి వరకు రెవిన్యూ పరంగా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వలన తిరిగి సోమవారం తాహశీల్దార్ కార్యాలయంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ రామకోటయ్యకు మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి. కోటా నాయక్, ఐక్య గిరిజన సమాఖ్య రాష్ట్ర స్థాయి కార్యదర్శి బి. శీను నాయక్, ఏఐవైఎఫ్ నాయకులు బి. రాంబాబు నాయక్, పిడియం నాయకులు షేక్ మస్తాన్ రావు, నల్లపాటి రామారావు, తదితరులు పాల్గొన్నారు.

దాచేపల్లిని వరించిన ఎస్టీయూ పదవులు

విశాలాంధ్ర - దాచేపల్లి : ఎస్టీయూ పల్నాడు జిల్లా కమిటీ ఎంపిక ప్రక్రియ తాజాగా జరిగింది. అందులో దాచేపల్లి మండలానికి పలు పదవులు వరించాయి. జిల్లా శాఖ అధ్యక్షునిగా లింగిరెడ్డి వెంకట్రామిరెడ్డి (పెదగార్లపాడు) రెండోసారి ఎంపికయ్యారు. తంగెడ ప్రధాన ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడుగా ఉన్న వెంకట్రామిరెడ్డి ఇటీవల పిడుగురాళ్ళలోని లెనిన్ నగర్ పాఠశాలకు బదిలీ అయ్యారు. అదేవిధంగా రాష్ట్ర కౌన్సిలర్లుగా చెట్టిపోగు ఏసురత్నం, కోసూరి రవికుమార్, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శిగా దీపాల కృష్ణ ప్రసాద్, జిల్లా కార్యదర్శిగా షేక్ ముజఫర్ రహమాన్, జిల్లా ఆర్థిక కమిటీ సభ్యుడుగా బొంతోతుల వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. దాంతో వీరందరినీ శాఖ నాయకులు, ఉపాధ్యాయులు అభినందించారు.

రబీలో కలుపు యాజమాన్య పద్ధతులు

విశాలాంధ్ర -పెదకూరపాడు: మండల పరిధిలోని లగడపాడు గ్రామంలో. రబీ పంటలలో కలుపు యాజమాన్యంపై రైతులకు ఆత్మ సౌజన్యంతో శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి డి.కృష్ణయ్య మాట్లాడుతూ రబి శనగ, మొక్కజొన్న పంటలలో ప్రి ఎమర్జెన్స్, పోస్ట్ ఎమర్జెన్స్ రసాయన కలుపు మందులు, వినియోగించే విధానంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శనగలో పెండెమితలిన్, మొక్కజొన్నలో అట్రాజిన్ తదితర కలుపు మందుల వాడకంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ గ్రామ ఉద్యాన శాఖ అధికారి షేక్ హాసన్ బాజీ, గ్రామ రైతులు పాల్గొన్నారు.

డిప్యూటీ ఎంపీడీఓ2గా శ్రీనివాసరెడ్డి బాధ్యతలు

విశాలాంధ్ర-కారంపూడి: మండల డిప్యూటీ ఎంపీడీఓ2 (గ్రామ, వార్డు సచివాలయాల విభాగం)గా నర్రెడ్డి శ్రీనివాసరెడ్డి సోమవారం అధికారికంగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు పెదకూరపాడు మండలంలో ఈఓగా విధులు నిర్వహించిన ఆయన, ఉద్యోగోన్నతి పొందిన అనంతరం కారంపూడి మండలానికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా మండల కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అధికా రులు, సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థను మరింత బలోపేతం చేస్తూ ప్రజలకు వేగవంతమైన, పారదర్శక సేవలందించేందుకు కృషి చేస్తానని శ్రీనివాసరెడ్డి తెలిపారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా ప్రత్యేక దృష్టి పెట్టడమే తన ప్రధాన లక్ష్యమని, సిబ్బంది సమన్వయంతో సమర్థవంతమైన పాలన అందిస్తామని ఆయన పేర్కొన్నారు.

పది విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేత

విశాలాంధ్ర- చిలకలూరిపేట: పట్టణంలోని ఆర్‌విఎస్‌సివిఎస్ హైస్కూల్, శారదా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సుగాలి కాలనీ లోని పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు అవసరమయ్యే గైడ్‌లు, పరీక్ష సామాగ్రిని ఆర్‌విఎస్‌సివిఎస్ హైస్కూల్ 1997వ సంవత్సరం పూర్వ విద్యార్థిని, విద్యార్థులు సోమవారం అందించారు. కార్యక్రమంలో హైస్కూల్ హెచ్ ఎం ఉప్పలపాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తమ స్కూల్‌లో చదువుకున్న విద్యార్థులు ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కంచెర్ల కరుణా, తాడిమల్ల అనిత పావులూరి మహేష్ బాబు గుత్తా నాగప్రసాద్, మద్ది రమేష్, తొండం శ్రీనివాసరావు, అన్వర్ భాష, కిచిడి శివానాగేశ్వరరావు, అయ్యప్ప, సబ్బుసింగ్, బాలాజీ సింగ్ పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని వినతి

విశాలాంధ్ర-పెదకూరపాడు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘం ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం పెదకూర పాడు బ్రాంచ్‌లో నిరసన తెలిపారు. సహకార సంఘం ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ డిమాండ్ చేశారు. సీఈవో శివకుమార్ కి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఫణీదం సీఈఓ శ్రీనివాసరావు, జిల్లా యూనియన్ ప్రెసిడెంట్ గుడిపూడి సీఈవో జాన్ సైదా, తాళ్లూరు సీఈఓ శివకుమారి, అరసం రాష్ట్ర కార్యదర్శి కొమ్మలపాటి శరత్చంద్ర జ్యోతి శ్రీ సంఘం తరఫున మద్దతు తెలిపినట్లు శరత్ తెలిపారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

పొగాకు హాని తగ్గింపు, ప్రపంచ ఆరోగ్య సంస్థ విధానాలపై సీవోపీ11 చర్చ

విశాలాంధ్ర -విజయవాడ (వన్ టౌన్): జెనీవాలో జరిగిన పొగాకు నియంత్రణపై ఫ్రేమ్‌వర్క్ కన్వెన్షన్‌కి సంబంధించిన 11వ పార్టీల సదస్సు (సీవోపీ11) చర్చనీయాంశంగా మారింది. పొగాకు హాని తగ్గింపుపై శాస్త్రీయ ఆధారాలకు, సభ్య దేశాలకు పొగాకు నియంత్రణ దిశకు ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతిస్పందనపై సందేహాలను లేవనెత్తింది. సీవోపీ11 సందర్భంగా, పొగాకు నియంత్రణ సైంటిఫిక్ సముదాయం ప్రపంచ ఆరోగ్య సంస్థ వైఖరికి వ్యతిరేకంగా మాట్లాడింది. పొగలేని పొగాకు ఉత్పత్తులు, సంప్రదాయ సిగరెట్ల విషపూరితతను సమానం చేసే ప్రపంచ ఆరోగ్య సంస్థ వ్యూహం ప్రపంచం ధూమపానంతో ఏడాదికి 8మిలియన్ల మరణాలను తగ్గించే అవకాశాన్ని కోల్పోయేలా చేస్తుందని ఫార్మకాలజీ, టాక్సికాలజీ, ప్రజారోగ్య విధాన రంగాలలో 50 మందికి పైగా స్వతంత్ర నిపుణులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఎప్పటికీ అంతం కాని యుద్ధం, సంపూర? నికోటిన్ వ్యతిరేక ప్రచారాలలో అపరిమిత పెట్టుబడికి బదులుగా, మనకు సైంటిఫిక్ ఆధారాల ఆధారంగా ఒక సౌకర్యవంతమైన ప్రజారోగ్య వ్యూహం అవసరం, ఇది ప్రజారోగ్యాన్ని కాపాడుతుండగా, భవిష్యత్తులో ప్రపంచ ఆరోగ్య సంక్షోభాలకు ప్రతిస్పందించే సామర్థ్యాన్ని నిర్ధారిస్తుంది.

సోనీ నుంచి ఐదవ తరం ఏఎల్సీఈ-7వి

విశాలాంధ్ర -విజయవాడ (వన్ టౌన్): సోనీ ఇండియా ఇప్పుడు అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఐదవ తరం ఏఎల్సీఈ-7విని పరిచయం చేసింది. దాదాపు 33.0 ప్రభావవంతమైన ఎంపితో కొత్తగా అభివృద్ధి చేయబడిన, పాక్షికంగా స్టాక్ చేయబడిన ఎక్స్మార్ ఆర్ఎస్ సిఎంవోఎస్ ఇమేజ్ సెన్సార్ ద్వారా శక్తిని పొందుపరచబడిన ప్రసిద్ధ ఆల్ఫా7 ఫుల్-ఫ్రేమ్ మిర్రర్‌లెస్ లైనప్‌లో ఇది తీర్చిదిద్దబడింది. కొత్త ఇమేజ్ ప్రాసెసింగ్ ఇంజిన్ బియాంజ్ ఎక్స్ఆర్2 తాజా ఆల్ఫా సిరీస్ ఏఐ ప్రాసెసింగ్ యూనిట్ ఫంక్షన్‌లను కలిగి ఉంటుంది. ఈ ఆవిష్కరణల ద్వారా, ఐఎల్సీఈ-7వి రియల్-టైమ్ రికగ్నిషన్ ఆటో-ఫోకస్ నుండి రియల్-టైమ్ ట్రాకింగ్, వేగం, స్థిరమైన రంగు ఖచ్చితత్వం, స్టిల్ క్యాప్చర్, వీడియో వైవిధ్యత వరకు ఇమేజింగ్ యొక్క ప్రతి అంశంలో గణనీయమైన పనితీరును పెంచుతుంది.

యువ భారత్ ఏఐని ఎలా ఉపయోగిస్తోంది?

విశాలాంధ్ర -విజయవాడ (వన్‌టౌన్) : కృత్రిమ మేధస్సు ఇప్పుడు భారతదేశ డిజిటల్ పరివర్తనకు కేంద్రంగా ఉంది. భద్రత, ప్రాప్యత, రోజువారీ సాధికారతను ముందుకు తీసుకెళ్తోంది. ఈ మార్పును ప్రతిబింబిస్తూ, సామ్‌సంగ్ సాల్వ్ ఫర్ టుమారో (ఎస్ఎఫ్‌టి) 2025.. ఐఐటీ ఢిల్లీ సహకారంతో సురక్షిత, తెలివైన, సమగ్రమైన భారత్ కోసం ఏఐ అనే థీమ్ కింద వాస్తవ ప్రపంచ ఏఐ పరిష్కారాలను రూపొందించడానికి దేశవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులను ఒకచోట చేర్చింది. ఈ సంవత్సరం సురక్షిత, తెలివైన, సమ్మిళిత భారత్ కోసం ఏఐ అనే థీమ్‌లో సామాజిక ప్రభావం, ఏఐ ఆధారిత నిఘా నెట్‌వర్క్‌లు, మహిళల భద్రతా యాప్, రియల్ టైమ్ ఫాల్ డిటెక్షన్, ఈఆర్‌తో మహిళల కోసం ఏఐ ఆధారిత భద్రతా యాప్, అంధులకు రియల్ టైమ్ ఫేస్ రికగ్నిషన్, ఆఫ్‌లైన్ నావిగేషన్ సపోర్ట్‌ను అందించే ఏఐ గ్లాసెస్ ముఖ్యాంశాలుగా ఉన్నాయి. బెంగళూరు విద్యార్థి తుషార్ షా నేతృత్వంలోని పెర్స్పివియా అగ్రశ్రేణి బృందం ఈ థీమ్ కింద ఏఐతో ఆధారిత కళ్ల జోళ్లను సృష్టించింది. విజేతలు ఐఐటీ ఢిల్లీలో 1 కోటి రూపాయల వరకు ఇంక్యుబేషన్ మద్దతును అందుకున్నారు. అలాగే అగ్రశ్రేణి జట్లకు 1 లక్ష రూపాయల గ్రాంట్లు, గుడ్‌విల్ అవార్డులు, యంగ్ ఇన్నోవేటర్ అవార్డులు, గెలాక్సీ జెడ్ ఫ్లిప్స్మార్ట్‌ఫోన్‌లతో సహా అదనపు అవార్డులను అందుకున్నారు.

క్రైస్తవులు సమాజానికి ఆదర్శంగా నిలవాలి

- గిల్గాలు మినిస్ట్రీస్ వారి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-ఘంటసాల : ఘంటసాల గ్రామంలో గిల్గాలు మినిస్ట్రీస్ వారి 68వ వార్షిక క్రైస్తవ ఉజ్జీవ మహాసభలు భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. గిల్గాలు మినిస్ట్రీస్ వారి 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను పాస్టర్ వెంకటరత్నం ప్రార్ధన చేసి ఆదివారం రాత్రి ఆవిష్కరణ చేశారు. ఆయన మాట్లాడుతూ యేసుక్రీస్తును నమ్ముకున్న వారు సమాజానికి ఆదర్శవంతంగా నిలుస్తూ దేశ సమగ్రాభివృద్ధిలో తమవంతు పాత్ర పోషించాలన్నారు. దైవజనురాలు కాపూరి దేవమణి ధనరాజు, పాస్టర్లు పి. నతానియేలు, కె.దైవ ప్రకాష్ బాబు, దానియేలు రాజు, నవీన్ బాబు, ఎస్.సుందర్ సింగ్, వై.మధు, జె.జీవన్, కె.దావి, కె.సతీష్ పాల్, గొర్రెపాటి రంగారావు, గొర్రెపాటి చంటి బాబు, ఘంటసాల, తదితర ప్రాంతాల నుంచి విశ్వాసులు పాల్గొన్నారు.

విద్యుత్ సౌర్యానికి పాల్పడితే చర్యలు

విశాలాంధ్ర-పెడన : విద్యుత్ సౌర్యానికి పాల్పడడం సామాజిక నేరమని శౌర్యానికి పాల్పడిన వినియోగదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని విద్యుత్ విజిలెన్సీ ఈ ఈ సిహెచ్ వాసు హెచ్చరించారు.ఈ మేరకు సోమవారం పెడన మండల పరిధిలో గృహ, వాణిజ్య సర్వీసులపై తనిఖీలు నిర్వహించారు. విద్యుత్ ఈ ఈ సిహెచ్ వాసు, మచిలీపట్నం సూపరింటెండెంటింగ్ ఇంజనీర్ వి. వి. చిరంజీవి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి గోవిందరావు ఆధ్వర్యంలో అధికారులు 33 బృందాలుగా ఏర్పడి 3023 గృహ సర్వీసులు,163 వాణిజ్య సముదాయాలు తనిఖీ చేశారు. వాటిలో 255 సర్వీసులకు అదనపులోడు 343 మొత్తానికి రూపాయలు 4,38,800/- జరిమానా విధించడం జరిగిందని తెలిపారు తెలిపారు. ఎక్కడైనా విద్యుత్ సౌర్యం జరిగినట్లయితే ఈ క్రింది ఫోన్ నెంబర్లకు 944081 2091, 944081 2362, 9440812363 సమాచారం ఇవ్వాల్సిందిగా కోరారు. విద్యుత్ విజిలెన్స్ తనిఖీలలో పెడన డి. ఈ. ఈ సి హెచ్ ఆర్ కె మాణిక్యాలరావు, పెడన ఏ ఈ ఈ పి.ఏడుకొండలు మరియు మచిలీపట్నం డివిజన్ పరిధిలోని డి ఈ ఈ లు, ఏఈ లు లైన్ ఇన్స్పెక్టర్ లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

గణనాధునికిసంకటహార చతుర్థి పూజలు



విశాలాంధ్ర- కూచిపూడి : సంకటహర చతుర్థి సందర్భంగా పలు దేవాలయాలలో సోమవారం వేకువజామునుంచిఏకదంతునికి అభిషేకం నిర్వహించి అలంకారం చేసి పూజలు నిర్వహించారు. పౌర?మి తర్వాత వచ్చేచవితి గణనాధునికిఅత్యంత ప్రీతికరమైన రోజు కావడంతో విశేష పూజలు చేసి ప్రత్యేక అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీ గంగా బాలా త్రిపుర సుందరి సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయంలో క్షేపణి గణపతికి, కూచిపూడి పెదపూడి వర్తక సంఘం కళ్యాణ మండపం ఆవరణలో గల సంపత్ గణపతికి, మొవ్వలో లక్ష్మీ గణపతి, విద్యా గణపతికి అర్చకులు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి భక్తులకు ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెనుమూడి సతీష్ కుమార్ శర్మ, పెనుమూడి పూర?చంద్రశేఖర శర్మ, పెనుమూడి సుబ్రహ్మణ్య శాస్త్రి (బాబి) తదితరక్షకులు వారి దేవాలయాలలో భక్తుల సమక్షంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు.

ఆంధ్రుల భవిష్యత్‌ను దోచుకుంటున్న నేతలను సాగనంపుదాం-మేడా శ్రీనివాస్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఆంధ్రుల భవిష్యత్‌ను దోచుకుంటున్న నేతలను ఆంధ్రప్రదేశ్ రాజకీయాల నుంచి సాగనంపుదామని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. చేవచచ్చి బ్రతుకుతున్న ఆంధ్ర ఎంపీలు, ఎమ్మెల్యేలకు ఆంధ్రుల త్యాగాలను గుర్తు చేద్దామని హితవుపలికారు. రాజకీయ కట్టప్పలను ఆంధ్ర రాష్ట్రం నుంచి తరిమేద్దామన్నారు. ఆంధ్ర పదేశ్ పార్లమెంట్, ఎమ్మెల్యే సభ్యుల్లో అనేకమంది వందల కోట్లకు అధిపతులమంటూ ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్నప్పటికీ చేవలేని జీవితాలతో చేవచచ్చి చట్ట సభల్లో ప్రజల కష్టాన్ని జీతాలుగా తీసుకుంటూ సుఖ సంతోషాలు అనుభ విస్తున్నారని విమర్శించారు. పార్లమెంట్‌లో ఏ ఒక్క ఎంపీ అయినా ప్రత్యేక హోదా, విభజన హామీలు కోసం తళమెత్తిన సందర్భాలు ఉన్నాయా? అని ప్రశ్నించారు. పోలవరం జాతీయ ప్రాజెక్ట్ సాధన కోసం.. డివిజన్‌తో కూడి రైల్వే జోన్..రామాయపట్నం మేజర్ పోర్ట్ పూర్తి స్థాయి ప్రభుత్వ సంస్థగా కడప ఉక్కు ఫ్యాక్టరీ.. హైదరాబాద్‌లో గల సముఆరు లక్ష కోట్లు పైబడిన 52శాతం, 48శాతం నిష్పత్తి వాటా గల విభజన ఆర్థిక వాటా, 38 వేల కోట్ల కాకినాడ పెట్రో కెమికల్ కాంప్లెక్స్ ఇలా అనేక విభజన హామీల కోసం ఆంధ్రప్రదేశ్ నుంచి పార్లమెంట్‌లో గళమెత్తిన ఏ ఒక్క ఎంపీ అయినా ఉన్నారా ? అదే స్థాయిలో ఆంధ్ర రాష్ట్ర ఎమ్మెల్యేలు సైతం మన ఎంపీలతో సమానంగా పోటీపడుతూ ప్రజల కష్టాన్ని జీతాలుగా తీసుకుంటున్నారని ధ్వజమెత్తారు. చేవలేని చేవచచ్చి బ్రతుకుతున్న నేతలకు ఆంధ్ర రాష్ట్ర ఘన చరిత్రను..ఆంధ్రుల త్యాగాలను..ఆంధ్రుల పౌరుషాన్ని..వారి ఆగ్రహాన్ని గుర్తు చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఆంధ్రుల మౌనం, సహనం ఆంధ్ర రాష్ట్ర సంపదను, మన బిడ్డల భవిష్యత్‌ను దోచుకోవటానికి మనమే మార్గం చేస్తున్నట్లుగా ఉందని, ప్రస్తుత పాలకుల్లో ప్రధాన నేతలకు ఆంధ్రప్రదేశ్ మట్టి వాసన తెలవదని, రాజకీయాలను మాత్రమే ఆంధ్ర రాష్ట్రంఓ శాసిస్తుంటారని ఎద్దేవా చేశారు.

విద్యార్థులకు ఉచితంగా దుస్తులు పంపిణీ

విశాలాంధ్ర-విస్సన్నపేట : మండలంలోని కొండపర్వ గ్రామంలోని ఎస్సీవాడ పాఠశాలలోని 70మంది విద్యార్థులకు సోమవారం ఉచితంగా దుస్తులు పంపిణీ చేశారు. గుంటూరు జిల్లాలో పదవీవిరమణ పొందిన ఉపాధ్యాయురాలు వేమూరి ఆనందజ్యోతి వీటిని సమకూర్చినట్లు హెచ్ఎం టి.యాకోబు తెలిపారు. పేద ప్రాంతాల్లోని విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేసిన దాతకు ఈ సందర్భంగా గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె.నరసింహారావు, డి.బాలు, పి.సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

నియంత్రణ లోనే నిత్యావసరాల ధరలు

- జేసీ ఎస్ ఇలక్కియ

విశాలాంధ్ర-విజయవాడ: జిల్లాలో నిత్యావసరాలు, కూరగాయలు ధరలు నియంత్రణ లోనే ఉన్నాయని జాయింట్ కలెక్టర్ ఎస్ ఇలక్కియ అన్నారు. సోమవారం కలెక్టర్‌కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా ఆమె ధరల నియంత్రణ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కూర గాయలు, నిత్యవసర వస్తువుల ధరలను సమీక్షించారు. ఈ సమా వేశంలో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ గత సంవత్సరంతో పోల్చుకుంటే ఈ సంవత్సరం ధరలు నియంత్రణలో ఉన్నాయని తెలిపారు. కూరగాయల దిగుమతులు ఎక్కువగా ఉన్నందువల్ల రానున్న కాలంలో కూడా కూరగాయలకు ఎటువంటి కొరత ఉండదని తెలియ జేశారు. ఈ సమావేశంలో డీఎస్వో ఎ.పాపారావు, మార్కెటింగ్ ఏడీ, అగ్రికల్చర్ ఏడీ, రైస్ మిల్లర్స్ ప్రెసిడెంట్, జిల్లా ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్, దాల్స్, ఆయిల్స్ హోల్సేల్, రిటైలర్స్ ఇతర సభ్యులు హాజరయ్యారు.

గ్లో బై కీర్తిలాల్స్ 'నేచర్ & డ్రీమ్స్' విజేతలకు బహుమతులు ప్రధానం

విశాలాంధ్ర-విజయవాడ: నగరంలోని చిన్నారులకు ఇటీవల నిర్వహించిన 'నేచర్ & డ్రీమ్స్' డ్రాయింగ్ పోటీ విజేతల బహుమతి ప్రధానోత్సవం గ్లో బై కీర్తిలాల్స్ షోరూమ్ లో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్టోర్ మేనేజర్ రవికుమార్ మాట్లాడుతూ గ్లో బై కీర్తిలాల్స్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా చిన్నారులకు నిర్వహిస్తున్న పోటీలలో భాగంగా విజయవాడ గ్లో బై కీర్తిలాల్స్ షోరూమ్ ఆధ్వర్యంలో కూడా నేచర్&డ్రీమ్స్' పేరుతో చిన్నారులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించామన్నారు. 5 నుండి 14 సంవత్సరాల వయస్సు గల పిల్లలను ప్రకృతి పట్ల వారి భావనలను మరియు వారు ఊహించే కలల ప్రపంచాన్ని చిత్రాల ద్వారా వ్యక్తీకరించేందుకు ఆహ్వానించిన ఈ పోటీకి నగరవాసుల నుంచి మంచి స్పందన వచ్చిందన్నారు. ఈ ప్రాంతం నుండి వచ్చిన సమర్పణలు శక్తివంతమైన ఊహ మరియు వారి ఆశావాద దృక్పథాలను ప్రతిబింబించాయన్నారు. సమగ్ర పరిశీలన అనంతరం, ముగ్గురు చిన్న కళాకారులు ను విజేతలుగా ఎంపిక చేసినట్టు చెప్పారు.యువ సృజనాత్మకతను పెంపొందించడాన్ని మరియు కుటుంబాలతో అర్థవంతమైన అనుబంధాలను నిర్మించడాన్ని లక్ష్యంగా పెట్టుకుని, ఈ పోటీ కీర్తిలాల్స్ యొక్క పిల్లల కేంద్రీకృత చొరవ లిటిల్ డాజిల్ కింద నిర్వహించబడిందన్నారు. ఈ సందర్భంగా బ్రాండ్ ది నెక్లెస్ ఎడిట్‌ను ఆవిష్కరించిందన్నారు. ఇది శుద్ధి చేసిన సిల్హౌట్లు మరియు ఆధునిక హస్తకళను కలిగి ఉన్న సమకాలీన డైమండ్ నెక్లెస్ల సేకరణ అని చెప్పారు. ప్రారంభానికి గుర్తుగా, గ్లో బై కీర్తిలాల్స్ డైమండ్లపై ప్రత్యేక 30 శాతం రాయితీ ఇస్తున్నట్టు తెలిపారు. జెన్ జెడ్ కోసం ప్రత్యేకంగా రూపొందించిన బ్రాండ్‌గా, గ్లో బై కీర్తిలాల్స్ వ్యక్తీకరణాత్మక డిజైన్లను, యవ్వన ఆధునికతను మరియు నిపుణ హస్తకళను సమ్మిళితం చేస్తూ నేటి తరానికి అనుగుణమైన ఆభరణాలు మరియు అనుభవాలని నిరంతరం అందిస్తోందన్నారు.ఈ సందర్భంగా విజేతలుగా నిలిచిన వారికి బహుమతుల అందజేశారు. మొదటి అవార్డు ను విజేత బాలిక డి యశస్వినికి గ్లో డిజైన్ స్టూడియో ప్రత్యేకంగా రూపకల్పన చేసిన ప్రత్యేక వజ్రాల ఆభరణం బహుమతిగా అందజేశారు. రెండవ బహుమతి ఎం భువన, మూడో బహుమతి ఎస్ కే జాస్మిన్ లకి అందజేశారు. వారితోపాటు ఫైనలిస్టులకు వారి సృజనాత్మక ప్రయాణాన్ని మరింత ప్రోత్సహించేందుకు ప్రీమియం పియానో ప్లేయర్లు బహుమతులుగా అందజేశారు.

61మంది మహిళలకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ

విశాలాంధ్ర -విజయవాడ: ప్రతి ఇంటి నుంచి ఓ పారిశ్రామికవేత్త వుండాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయాలకు అనుగుణంగా ఎంపి కేశినేని శివనాథ్ కృషి చేస్తున్నారు. కేశినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ గ్రామీణాభివృద్ధి సంస్థ (ఎన్.ఐ.ఆర్.డి) సహకారంతో ఎన్టీఆర్ జిల్లా పార్లమెంట్ పరిధిలోని రూరల్ నియోజకవర్గాలు నందిగామ, మైలవరం, తిరువూరు, జగ్గయ్యపేటకి చెందిన 16 మండలాల్లోని స్వయం సహాయక సంఘాల సభ్యులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమం ఇప్పించి, వారి జీవనో పాధి పెంచేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. ఎస్.హెచ్.జి గ్రూపుల సభ్యులకు విడతల వారీగా హైదరాబాద్ ఎన్ఐఆర్ డిపిఆర్ సంస్థలో 5 రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నారు. ఈ నెల 8వ తేదీ నుంచి 12 వ తేదీ వరకు జరిగే రెండో విడత శిక్షణ కార్యక్రమానికి సోమవారం తెల్లవారుజామున బస్సులో 61 మంది మహిళలు గొల్లపూడి నుంచి హైదరాబాద్ బయలుదేరి వెళ్లారు. హ్యాండ్‌మేడ్ పేపర్ తయారీ విధానం పై 30 మందికి ఆ పేపర్ నుంచి తయారయ్యే విలువ ఆధారిత ఉత్పత్తులు, హోమ్ బేస్డ్ ప్రోడక్ట్స్ వాషింగ్ పౌడర్, లిక్విడ్ సోప్స్, షాంపులు, ఫినాయల్ తయారిపై 31 మందికి శిక్షణ కార్యక్రమం అందిస్తారు.

బీపీఐఎన్ ప్రైవేట్ లిమిటెడ్‌తో బ్లాపుంక్ట్ బ్రాండ్ భాగస్వామ్యం పొడిగింపు

విశాలాంధ్ర-విజయవాడ: కార్ ఇనోటైన్‌మెంట్, ఆడియో యాక్సెసరీస్‌లో ప్రపంచవ్యాప్తంగా విశ్వసనీయమైన పేరున్న బ్లాపుంక్ట్, బీపీఐఎన్ ప్రైవేట్ లిమిటెడ్‌తో తన దీర్ఘకాల లైసెన్సింగ్ భాగస్వామ్యాన్ని 2041 వరకు పొడిగిస్తున్నట్లు ప్రకటించింది. ఈ వ్యూహాత్మక పునరుద్ధరణ భారతీయ వినియోగదారులకు అనుగుణంగా ప్రపంచ స్థాయి ఆటోమోటివ్ పరిష్కారాలను అందించడానికి ఆవిష్కరణ, నమ్మకం, భాగస్వామ్య దృక్పథంపై నిర్మించిన 27 సంవత్సరాల సహకారం యొక్క కొనసాగింపును సూచిస్తుంది. పునరుద్ధరించబడిన ఒప్పందం భారతదేశం వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆటోమోటివ్ పర్యావరణ వ్యవస్థ పట్ల బ్లాపుంక్ట్ నిబద్ధతను బలోపేతం చేస్తుంది. కీలక వృద్ధి భాగస్వామిగా బీపీఐఎన్ పాత్రను నొక్కి చెబుతుంది. కార్ ఆడియో, కార్ యాక్సెసరీస్ రెండింటినీ కవర్ చేస్తూ, ఉత్పత్తి లభ్యతను పెంచడానికి మరియు అధిక-పనితీరు గల ఇనోటైన్‌మెంట్ సిస్టమ్‌ల కోసం పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడానికి ఓఈఎంలు, ఆఫ్టర్‌మార్కెట్‌తో లోతైన సహకారాన్ని నడిపించడం ఈ భాగస్వామ్యం లక్ష్యం. "భారతదేశం బ్లాపుంక్ట్ కోసం అత్యంత ఉత్తేజకరమైన, ఆశాజనకమైన మార్కెట్లలో ఒకటిగా కొనసాగుతోంది" అని బీపీఐఎన్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ పంకజ్ జగ్వానీ అన్నారు. ఈ పునరుద్ధరించబడిన ఒప్పందం భారతదేశంలో మా భాగస్వామ్యం బలం, దీర్ఘాయువును ప్రతిబింబిస్తుందనిని లైసెన్సింగ్ డైరెక్టర్ థోర్స్టెన్ గెబార్డ్ట్ అన్నారు.

రుసల్ గ్రీన్ అల్యూమినియం ఉత్పత్తులతో భారత్ శక్తి పరివర్తనకు మద్దతు

విశాలాంధ్ర -విజయవాడ: ప్రపంచంలోని అతిపెద్ద అల్యూమినియం ఉత్పత్తిదారులలో ఒకటైన రుసల్, భారతదేశాన్ని దాని తక్కువ-కార్బన్ అల్యూమినియం ఉత్పత్తులకు, ముఖ్యంగా దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న విద్యుత్ రంగంలో కీలకమైన అభివృద్ధి చెందుతున్న మార్కెట్‌గా భావిస్తోంది. రష్యాకు చెందిన తక్కువ-కార్బన్ అల్యూమినియం మేజర్, అధిక-పనితీరు గల, స్థిరమైన పదార్థాలను సరఫరా చేయడం ద్వారా ఆధునిక ఇంధన మౌలిక సదుపాయాలలో భారతదేశం గణనీయమైన పెట్టుబడులకు మద్దతు ఇవ్వడంలో తన పాత్రను చూస్తుంది. భారతదేశం విస్తరిస్తున్న విద్యుత్ మౌలిక సదుపాయాల ప్రత్యేక అవసరాలను తీర్చడానికి, రుసల్ వినూత్నమైన, అధిక-పనితీరు గల ఉత్పత్తులను అభివృద్ధి చేసింది. కంపెనీ సాంకేతికంగా స్వచ్ఛమైన అల్యూమినియంతో పోలిస్తే ఉన్నతమైన బలం, కంపన నిరోధకతను కలిగి ఉన్న వినూత్న అల్యూమినియం-స్కాండియం వైర్ రాడ్‌ను అభివృద్ధి చేసి ఉత్పత్తి చేసింది, అదే సమయంలో అధిక విద్యుత్ వాహకతను నిర్వహిస్తుంది. ఈ ప్రత్యేక లోహం ప్రత్యేకంగా బస్‌బార్లు, ఎలక్ట్రికల్ వైరింగ్‌లో సాధారణంగా ఉపయోగించే రాగి పరిష్కారాలకు తేలికైన ప్రత్యామ్నాయంగా రూపొందించబడింది.

హిందూ ఫార్మసి కళాశాలలో ఘనంగా 'ఫ్రెషర్స్ డే వేడుకలు'

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : హిందూ ఫార్మసి కళాశాలలో డి.ఫార్మసి, బి.ఫార్మసి, ఫార్మా.డి కోర్సుల్లో మొదటి సంవత్సరంలో చేరిన విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరిపినట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎంవీ నాగభూషణం తెలిపారు. ఫ్రెషర్స్ డే వేడుకలు సందర్భంగా సోమవారం సీనియర్ విద్యార్థులు తమ జూనియర్స్‌కు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎంవీ నాగభూషణం మాట్లాడుతూ కళాశాల యాజమాన్యం కల్పించిన వివిధ మౌలిక వసతులను వినియోగించుకుని ఉత్తమ ఫార్మసి నిపుణులుగా, పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఫార్మా.డి డైరెక్టర్ డాక్టర్ పి.సీతారామయ్య మాట్లాడుతూ ఫార్మసి విద్యార్థులు సాంకేతిక విద్యతో పాటు ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, స్పోర్ట్స్ లాంటి కార్యక్రమాల్లో పాల్గొని సమాజ సేవపై అవగాహ పెంపొందించుకోవాలని కోరారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో గెలుపొందిన వారికి కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, కార్యదర్శి డాక్టర్ ఎస్.మధుసూధనరావు అభినందనలు తెలియజేశారు. ఈ వేడుకల్లో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.ప్రత్యూష, అధ్యాపకులు ఎల్వికెఎస్ జ్యోత్స్న, శర్మాస్‌శ్రీ, షేక్.షకీలా, శ్రీరేఖ, నాగసురేఖ, విద్యార్థులు పాల్గొన్నారు.

సహకార సంఘ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ధర్నా

విశాలాంధ్ర - గుడివాడ : రాష్ట్ర వ్యాపప్తంగా వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల సమస్యలు పరిష్కరిచాలని తక్షణమే జివో నెం 36ను అములు పరిచి, పెడింగ్‌లో ఉన్న వేతన సవరణలు చేయాలని ఎపిపిఎసిఎస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు టిపిఎస్ హనుమంతరావు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక నీలమహాల్ సమీపంలో సహకార సంఘ బ్యాంక్ వద్ద ఎపిపిఎసిఎస్ అధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ ఉపాధ్యక్షులు హనుమంతరావు మాట్లాడుతూ సహకార సంఘాలలో పనిచేస్తున్న ఉద్యోగులకు రిటైర్మెంట్ వయస్సును 62 సం॥లు అములు పరచాలన్నారు. తదితర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎస్ రమేష్, ఎం.హరిష్, వై.సుజాత, ఆశా, తదితరులు పాల్గొన్నారు.

వైభంగా శ్రీలక్ష్మి గణపతి హోమం

విశాలాంధ్ర - గుడివాడ : మెయిన్ రోడ్డులోని శ్రీ విఘ్నేశ్వర దేవాలయంలో సంకటహర చతుర్దశి పర్వదినాన్ని పురస్కరించుకొని దేవస్థాన మండపంలో సోమవారం శ్రీ లక్ష్మీ గణపతి హోమ పూజలు 100 మంది దంపతుల జంటలు పీటలపై కూర్చొని పూజలు చేశారు. శ్రీ సంకటహర చతుర్దశి పర్వదినం, పవిత్ర కార్తీక మాసాన్ని పురస్కరించుకొని లోక కళ్యాణార్థం దేవాలయంలో లక్ష్మీ గణపతి హోమ పూజలు నిర్వహించినట్లు దేవస్థానం ఈవో యార్లగడ్డ వాసు తెలిపారు తెలిపారు. హోమ పూజల్లో దేవస్థాన కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కోగంటి బాబు

విశాలాంధ్ర -కంచికచర్ల : వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ (బాబు) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దేశం పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తూ, పార్టీ కష్టకాలంలో నిలబడి పోరాడి, పార్టీ విజయం కోసం పనిచేసిన కోగంటి బాబు కష్టాన్ని గుర్తించిన అధిష్టానం వేరొక బాధ్యతాయుత పదవిని అప్పగించడంతో, కోగంటి బాబు జమానాలో మరో పదవి వచ్చి చేరింది. ఇప్పటికే కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ గా, పరిటాల ఎంపీటీసీగా, కంచికచర్ల జడ్పిటీసిగా, దశాబ్ద కాలంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా సేవలందిస్తున్న కొగంటి బాబు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గా ఏకగ్రీవంగా ఎన్ని కావడంతో బాబు అభిమానులతో పాటు నియోజకవర్గం లో దేశం పార్టీ క్యాడర్ హర్షం వ్యక్తం చేస్తోంది. రాష్ట్ర యార్డ్ చైర్మన్ ల సంఘం ఉపాధ్యక్షుడిగా కోగంటి బాబును మంగళగిరిలో జరిగిన ఒక కార్యక్రమంలో సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కోగంటి మాట్లాడుతూ మార్కెట్ కమిటీల చైర్మన్ లకు గ్రేడులు వారీగా తగిన సౌకర్యాలు, ఆర్థిక భరోసా కల్పించే విధంగా తీర్మానాలు చేసినట్లు తెలిపారు.పార్టీ కోసం కష్ట పడే వ్యక్తులకు పదవులు వస్తాయని మరొకసారి రుజువైంది. యార్డ్ చైర్మన్ ల రాష్ట్ర ఉపాధ్యక్షునిగా తన నియామకానికి కృషి చేసిన ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కు, ఎంపీ కేశినేని శివనాద్ కు కోగంటి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కోగంటి బాబును కంచికచర్ల, వీరులపాడు మండలాల నాయకులు కార్యకర్తలు బాబు కార్యాలయానికి వచ్చి అభినందనలతో ముంచెత్తారు.

యు.వి.ఆర్ స్కూల్ విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు

విశాలాంధ్ర - ఘంటసాల : మండల కేంద్రమైన ఘంటసాల యువీఆర్ గొర్రెపాటి స్కూల్ నందు ఎన్.ఎస్. ఎస్. స్వఛరేద సేవకులు బాపట్ల వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్ల ఆధ్వర్యంలో వ్యవసాయానికి సంబంధించిన చిత్రలేఖనం, క్విజ్ పోటీలు సోమవారం నిర్వహించారు. ఈ పోటీలలో 6 నుండి 8వ తరగతి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు . డాక్టర్ సి.సంధ్యారాణి , డాక్టర్ ఏ.జే. సువర్ణలత, డాక్టర్ జి. విజయ్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు . విజేత లు నిలిచిన విద్యార్థినీ, విద్యార్థులకు జడ్పీ మాజీ ఉపాధ్యక్షులు గొర్రెపాటి వెంకట రామకృష్ణ ప్రధానోపాధ్యాయులు లోయ నాగేశ్వరావు చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు.

స్క్రబ్ టైపస్ వ్యాధిపై సలహాలు సూచనలు

విశాలాంధ్ర -కంచికచర్ల : కంచికచర్ల పట్టణంలో స్క్రబ్ టైపస్ వ్యాధి వెలుగు చూడటంతో స్టేట్ మెడికల్ కౌన్సిల్ టీమ్ సోమవారం కంచికచర్లలో పర్యటించారు. స్క్రబ్ టైపస్ వ్యాధి సోకి కంచికచర్ల ఇందిరా కాలనీకి చెందిన ఒక మహిళ విజయవాడలో చికిత్స పొందుతున్న విషయం విదితమే. ఈ నేపథ్యంలో కంచికచర్ల గ్రామపంచాయతీ, ఆరోగ్య సిబ్బంది అప్రమత్తమై ఆ కాలనీలో పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా స్క్రబ్ టైపస్ వ్యాధిని నిర్ధారించి, తగు సూచనలు సలహాలు ఇచ్చేందుకు స్టేట్ మెడికల్ కౌన్సిల్ టీంకు చెందిన ప్రొఫెసర్లు డాక్టర్ చక్రవర్తి, డాక్టర్ నీహారిక లు కంచికచర్ల విచ్చేసి తగు సూచనలు సలహాలు చేశారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో గడ్డి పొదలు పెరగకుండా చూసుకోవాలని, గడ్డిలో తిరిగేకొన్ని పురుగులు మనిషి శరీరంపై కాటు వేయడం వల్ల ఈ వ్యాధి సోకుతుందని, వ్యాధి సోకిన వ్యక్తికి తీవ్ర జ్వరం, తలనొప్పి, వంటి నొప్పులు, విరోచనాలతో బాధపడతారని, పొలాలు తడి నేల పశువుల మేత తదితర ప్రాంతాల్లో పనిచేసే వారికి ఈ పురుగు కాటు ముప్పు ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఇటువంటి సందరాల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, శరీరం పూర్తిగా కప్పే దుస్తులు ధరించాలని, వ్యాధి లక్షణాలు కనబడగానే ఆరోగ్య కేంద్రాలను సందర్శించాలని కోరారు. స్టేట్ మెడికల్ కౌన్సిల్ టీం తో పాటు పి హెచ్ సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వసుంధర, ఎంపీడీవో డి వెంకటేశ్వర రావు, సర్పంచ్ వేల్పుల సునీత శ్రీనివాస్, పంచాయితీ కార్యదర్శి సుబ్రహ్మణ్యం, కంచికచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సాయుధ దళాల పతాక దినోత్సవం

వివాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : సాయుధ దళాల పతాక దినోత్సవం పురస్కరించుకొని సోమవారం నగరంలోని కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా సైనిక సంక్షేమ అధికారి కే. కళ్యాణి వీణ ఆద్వర్యంలో మచిలీపట్నం, పెడన మాజీ సైనికుల సంక్షేమ సంఘం సభ్యుల సమక్షంలో ఎన్ సి సి క్యాండేట్లు జిల్లా కలెక్టర్ కు గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మన దేశ సరిహద్దుల్లో ఎంతో శ్రమకోర్చి సైనికులు పోరాడుతున్నారని, వారి త్యాగం వలన మనం సురక్షితంగా ఉండగలుగుతున్నామన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు తమ వంతు ఆర్థిక సాయం అందించి సైనిక సంక్షేమ కుటుంబాలను ఆదుకోవాలన్నారు. అనతరం మీకోసం సమావేశ మందిరంలో స్టిక్కర్లు ఆవిష్కరించి జిల్లా అధికారులు, సిబ్బంది అందరికి సైనిక సంక్షేమ శాఖ ఆద్వర్యంలో స్టిక్కరింగ్ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డీకె. బాలాజీ తో పాటు జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్, డీఆర్ఓ కే. చంద్రశేఖర్ రావు, కె ఆర్ ఆర్ సి ఎస్టిసి శ్రీదేవి, ఆర్డీఓ కె. స్వాతి, జిల్లా అధికారులు వారికి తోచిన విరాళాలు అందించారు. కఅనంతరం అందరూ కలిసి భారత్ మాతాజీ జై అంటూ నినిదాలు పెద్దఎత్తున చేశారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం సైనిక సంక్షేమ శాఖ కార్యాలయ పర్యవేక్షకులు ఈశ్వర రావు, పెడన మాజీ సైనికుల సంక్షేమ సంఘాల సభ్యులు, ఎన్ సిసి క్యాండేట్లు పాల్గొన్నారు.

చంద్రబాబు అంటేనే డీఎస్సీ

విశాలాంధ్ర- పెనమలూరు : చంద్రబాబు అంటేనే డిఎస్సీ, డిఎస్సీ అంటేనే చంద్రబాబు అని రాష్ట్ర చరిత్రలో గుర్తుండుపోయేలా ఈ యేడు డిఎస్సీ జాబ్‌ల బర్తీ చేశారని ఏపిఎస్ ఆర్టీసి చైర్మన్ కొనకళ్ళ నారాయణ అన్నారు. ఆదివారం ప్రతిభ కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో విజయోత్సవ సభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న కొనకళ్ళ మాట్లాడుతూ ఎంతో కాలంగా నిరాసతో ఉన్న నిరుద్యోగులకు టిడిపి ప్రభుత్వం మంచి జీవితాన్నిచ్చిందన్నారు. మాట ఇవ్వడం కాదు మాటను నిలబెట్టుకోవటం అనేది కూటమి ప్రభుత్వం నుండి చంద్ర బాబు, లోకేష్‌లు, పవన్‌కళ్యాణ్‌లు చెప్పకనే చెబుతున్న చెంపపెట్టు సమాధానం అన్నారు. ప్రతిభ కోచింగ్ సెంటరు నుండి 358మంది విద్యార్థులు ప్రభుత్వ ఉధ్యోగాలకు అర్హత సాధించడం ఎంతో గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తాడికొండ ఎంఎల్యే తెనాలి శ్రవణ్‌కుమార్ మాట్లాడుతూ విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ ఇచ్చిన మాట ప్రకారం ప్రతి యేడాది డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల జరుగుతుందని తెలియజేశారు. స్థానిక ఎంఎల్యే బోడే ప్రసాద్ మాట్లాడుతూ డిఎస్సీ అభ్యర్థుల కల నెరవేర్చిన కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. డిఎస్సీ అభ్యర్థుల ఆవేధనను అర్థం చేసుకున్న నేతగా నారా లోకేష్ నిలచారన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిబిఓఈడబ్యూ చైర్మన్ గొట్టిముక్కల రఘురామరాజు, స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరాం, గౌడ వెల్ఫేర్ కార్పోరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, డైరెక్టర్ శౌంతి శివరామప్రసాద్, శెట్టి బలిజ కార్పోరేషన్ చైర్మన్ కె సత్తిబాబు, వడ్డెర కార్పోరేషన్ చైర్మన్ మల్లెల ఈశ్వరరావు, విజిఎస్ పబ్లికేషన్ చైర్మన్ ఎస్ రామరావు, ఈ జోన్ సెక్యూరిటీ సెల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ సిహెచ్ వెంకటేశ్వరరావు, శాలివాహన వెల్ఫేర్ కార్పోరేషన్ చైర్మన్ పేరెపి ఈశ్వరరావు, ఎండి ట్రిచర్ చైర్మన్ ఏ మణికుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతిభ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ జంపాన.సుధాకర్ కు, డిఎస్సీ విజేతలకు సన్మాన కార్యక్రమంను నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.